


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 236, పేజీలు - 09

ఆదివారం, డిసెంబర్ 03, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణ ఎవరి పక్షం



## 'కారు' హ్యాట్రిక్‌కా, లేక 'హస్త' గతమా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మరికొన్ని గంటల్లో ఉత్కంఠ వీడనుంది. తెలంగాణ ప్రజలు ఎవరి పక్షాన నిలబడ్డారో.? తేలిపోనుంది. 119 స్థానాలున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు మ్యాజిక్ ఫిగర్ 60 స్థానాల్లో గెలిచి తీరాల్సిందే. నేడు మధ్యాహ్నానికి ఏ పార్టీకి అనుకూలంగా ఉందో స్పష్టత రానుంది. సాయంత్రానికి నైతిక విజయాల ఆక్రందనలు, గెలిచిన నేతల సంబురాలు, ఓడిన నేతలకు ఓదార్పులు, ఎందుకిలా జరిగింది.? రాజకీయ విశ్లేషణలు అన్నీ ఆవిష్కృతం కానున్నాయి. మరి ఓటర్లు ఎవరి మేనిఫెస్టోను ఎక్కువగా నమ్మారో.? ఎవరి చేతుల్లో తమ ఐదేళ్ల భవిష్యత్తును పెట్టారో తెలియాలంటే కొద్ది గంటలు ఆగాల్సిందే.

**ఎవరికి వారే ధీమా**

ఈ క్రమంలో గెలుపుపై అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీల నేతలు సైతం ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. పదేళ్లలో తాము చేసిన అభివృద్ధి, దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపిందని సీఎం కేసీఆర్, ఆ పార్టీ నేతలు ప్రజలకు వివరించారు. ఇదే తమను మళ్లీ అధికారంలోకి తెస్తుందని, కచ్చితంగా హ్యాట్రిక్ కొడతామనే నమ్మకంతో ఉన్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలు సైతం పదేళ్ల కుటుంబ పాలనకు అంతం పలకాలని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇవి దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలని, ఒక్కసారి తమకు అవకాశం ఇచ్చి చూస్తే అసలైన అభివృద్ధి అంటే చేసి చూపిస్తామని అన్నారు. కర్ణాటకలో అమలు చేసిన

6లో ▶

## ఈడీకి తమిళనాడు సర్కార్ షాక్

### - 40 లక్షల లంచం కేసులో అధికారి అరెస్ట్



**చెన్నై (ప్రశ్న న్యూస్)** ఇప్పటివరకూ కేంద్రం తనకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల నేతలను ఈడీ ద్వారా టార్గెట్ చేస్తుండగా ఇప్పుడు వారు తిరిగి ఈడీని టార్గెట్ చేస్తున్నారు. ఇదే క్రమంలో తమిళనాడు ప్రభుత్వం తాజాగా ఓ ఈడీ అధికారిని దోపిడీ కేసులో అరెస్టు చేయడం కలకలం రేపుతోంది. తమిళనాడులో అరెస్టయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారి దోపిడీ రాకెట్‌లో పాల్గొన్నట్లు పోలీసుల ఫిర్యాదులో వెల్లడైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారిని తమిళనాడు అరెస్టు చేయడం ఇదే తొలిసారి. తమిళనాడు పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో దోపిడీ రాకెట్‌లో పట్టుబడిన అధికారి అంకిత్ తివారీ పాత్ర గురించి స్పష్టంగా ఉంది. హార్దిక్ అనే నకిలీ పేరుతో తివారీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వాట్సాప్‌లో మెసేజ్‌లు పంపేవారని తేలింది. ఈ కాల్స్ ద్వారా అతను లంచం డిమాండ్ చేసేవాడని ఫిర్యాదుదారు డాక్టర్ సురేష్ బాబు ఇలా తాను రూ.40 లక్షలు చెల్లించినట్లు ఫిర్యాదులో

6లో ▶

## కేసీఆర్‌కు షర్మిల స్పెషల్ గిఫ్ట్

- ఎగ్జిట్ పోల్స్ ప్రజల ఎగ్జాక్ట్ పల్స్ కావాలని ఆకాంక్ష
- కాంగ్రెస్ సీఎం అభ్యర్థిపై వైఎస్ షర్మిల కీలక కామెంట్లు
- రేవంత్ రెడ్డిపై పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు గుడ్ బై చెప్పే సమయం ఆసన్నమైందని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆమె సీఎం కేసీఆర్ కు స్పెషల్ గిఫ్ట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రజలు 'బై బై కేసీఆర్' అని చెబుతున్నారని రాసి ఉన్న సూట్ కేసును కేసీఆర్ కు బహుమతిగా ఇస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు. నేటితో కేసీఆర్ అవినీతి, అక్రమ, నియంతృత్వ పాలన పోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ ప్రజల ఎక్సాక్ట్ పల్స్ కావాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో

6లో ▶

## బీఆర్ఎస్‌పై సీఈవోకు కాంగ్రెస్ ఫిర్యాదు

- రాజీనామాలు సమర్పించేందుకే కేబినెట్ భేటీ

6లో ▶



## తుఫాను ప్రభావంపై జగన్ సమీక్ష

### - 140 రైళ్లు రద్దు, స్కూళ్లకు సెలవులు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** మిచౌంగ్ తుఫాను నేపథ్యంలో సీఎం జగన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏపీలో 8 జిల్లాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపిస్తుందన్న హెచ్చరికలతో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు జగన్. సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అత్యవసర సాయం కింద నిధులు విడుదల చేశారు. తిరుపతి జిల్లాకు ప్రత్యేక సాయంగా రూ.2కోట్లు విడుదల చేశారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాలకు ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు విడుదల చేశారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం జగన్. విద్యుత్, రవాణాకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఎక్కడైనా రవాణాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించాలని చెప్పారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు

6లో ▶



## ఆదిత్య ఎల్1 ప్రయాణంలో మరో మైలురాయి

- సూర్యుడి గురించి కీలక సమాచారం వెల్లడి
- సూర్యుడి దిశగా సాగుతున్న ఆదిత్య ఎల్ 1
- సౌర గాలులను రికార్డ్ చేసిన ఉపగ్రహం
- జనవరి 7 నాటికి ఎల్1 పాయింట్‌కు మిషన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సూర్యుడి గురించి అధ్యయనానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తొలిసారిగా చేపట్టిన ఆదిత్య ఎల్1 మిషన్ తన ప్రయాణంలో మరో కీలక మైలురాయికి చేరుకుంది.

6లో ▶

## హ్యాట్రిక్ లోడింగ్.. గెట్ రెడీ ఫర్ సెలెబ్రేషన్

- కౌంటింగ్ ప్రారంభమవుతున్న వేళ కేటీఆర్ ట్వీట్
- హ్యాట్రిక్ లోడింగ్ అంటూ కేటీఆర్ ధీమా
- సంబురాలకు సిద్ధం కావాలంటూ పిలుపు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చివరి, కీలక ఘట్టమైన కౌంటింగ్ ప్రక్రియ మరికొద్ది గంటల్లో షురూ కానుంది. ఈ క్రమంలో తెలంగాణ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడన్నది తెలుసుకునేందుకు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో కేటీఆర్ ఓ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. హ్యాట్రిక్ లోడింగ్ 3.0 సంబురాలు చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలంటూ గులాబీ శ్రేణులకు ట్వీట్ ద్వారా పిలుపునిచ్చారు కేటీఆర్. అయితే ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొడతామని ముందు నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉంది. అదే ధీమాతో అందరికంటే ముందే టికెట్లు ఖారు చేసింది. అది కూడా సిట్టింగులకే. ప్రభుత్వం చేసిన అభివృద్ధిపైనో అమలు చేసిన సంక్షేమ పథకాల మీదో లేదా



ప్రజల మీద నమ్మకమో తెలియదు కానీ ఈసారి కచ్చితంగా మూడోసారి ప్రభుత్వం తమదే అని చాలా గట్టిగా బీఆర్ఎస్ అధిష్ఠానం నమ్మింది.

6లో ▶

## పోస్టల్ బ్యాలెట్ బాక్సులు ఇక్కడెలా? తెరిచారా?

### - ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు, స్వతంత్ర అభ్యర్థులు ఆందోళనకు దిగారు. దీంతో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను తొలగించారని ఆరోపిస్తూ నిరసన చేపట్టారు. స్ట్రాంగ్ రూంలో ఉండాల్సిన పోస్టల్ బ్యాలెట్లు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యక్షం కావడంతో ఉద్రిక్తతకు కారణమైంది. కాంగ్రెస్ పార్టీ, స్వతంత్ర అభ్యర్థి ఏజెంట్లు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోస్టల్ బ్యాలెట్ బాక్స్ సీల్ తొలగించి ఉండటం, అందులో ఉన్న బ్యాలెట్లు లేకపోవడంపై రిటర్నింగ్ అధికారిని నిలదీశారు. స్ట్రాంగ్ రూంలో ఉండాల్సిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులు ఇక్కడ ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించి 3057 పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి. వీటికి సంబంధించిన ఆరు బాక్సులు స్ట్రాంగ్ రూంలో ఉండాలి. కానీ,



6లో ▶

## వారంతా దర్జాగా వైసీపీలోకి వెళ్లిపోవచ్చు

- టీడీపీ జనసేన పొత్తుపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు
- పొత్తుకు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడొద్దన్నారు
- రాష్ట్ర భవిష్యత్ కోసమే కలిసి నడవాలన్నారు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ, జనసేన పార్టీల పొత్తుపై పవన్ కళ్యాణ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీల మధ్య పొత్తుకు వ్యతిరేకంగా ఏ స్థాయి నాయకులు మాట్లాడినా చిన్న కార్యకర్త మాట్లాడినా ఊరుకునేది లేదన్నారు. అలాంటివారిని వైఎస్సార్‌సీపీ కోవర్టులుగా భావిస్తానని గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిర్ణయం నచ్చనివాళ్లు ఎవరైనా ఉంటే వైఎస్సార్‌సీపీలోకి వెళ్లిపోవచ్చని తేల్చి చెప్పారు. కోట్ల మంది ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఈ పొత్తుకు తూట్లు పొడిస్తే జనసేనకో, పవన్ కల్యాణ్‌కో తూట్లు పొడిచినట్లు కాదన్నారు.

6లో ▶



## చేజారకుండా జాగ్రత్తలు

### - కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తం - ఆ అభ్యర్థులపై స్పెషల్ ఫోకస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. నేడు అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం హీటెక్కింది. ఇప్పటికే విడుదలైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపగా ఆ పార్టీ అధిష్ఠానం పూర్తి ధీమాతో ఉంది. దీంతో ఎన్నికల ఫలితాలు పూర్తిగా వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధిష్ఠానం నేతలకు సూచించింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటా పోటీ ఉంటుందన్న సర్వే ఫలితాలతో ఒక్క అభ్యర్థి కూడా చేజారకుండా ఉండేందుకు హస్తం పార్టీ నాయకత్వం అప్రమత్తమైంది. ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణకు చేరుకుని పరిస్థితులు సమీక్షిస్తున్నారు. పార్టీ అభ్యర్థులందరినీ హైదరాబాద్ రప్పించాలని ఆలోచిస్తున్నట్టు సమాచారం. కాంగ్రెస్‌కు

6లో ▶



## ఆచార్య దార్ల కు తమిళ సాంస్కృతిక పరిశోధన కేంద్రం సాహిత్య పురస్కారం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సాహిత్యంలో విశేషమైన సేవలు అందిస్తున్న హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు కి తమిళ సాంస్కృతిక పరిశోధన కేంద్రం,పాలక్కడ్ శనివారం రోజు కడప, యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉత్తమ సాహితీవేత్త పురస్కారంతో సత్కరించారు. కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం, తమిళ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ పల్లక్కాడ్, డీఏవీ కళాశాల, అజ్మీర్ సహకారంతో 'వనవిల్ కె.రవి రచనల్లో భిన్న దృక్పథాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు జరిగిన సమాపనోత్సవంలో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, ప్రసిద్ధ తమిళ కవి, న్యాయవాది వనవిల్ కె.రవి, రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ, హిందీశాఖాధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.లక్ష్మీ అయ్యర్, ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు డైరెక్టర్ ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ చేతులమీదుగా ఈ పురస్కారాన్నిచ్చి సత్కరించారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తో పాటు వివిధ రంగాల్లో కృషి చేసిన యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి, డా.ఉప్పులధడియం వెంకటేశ్వర, డా. జిల్లెల్ల బాలాజీలను పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైవియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జి. పార్వతి, ఆచార్య ఎ.జి.దాము,ఆచార్య పి.రమాదేవి, ఆచార్య వినోదిని,ఆచార్య పి.పద్మతదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హెచ్ ఐవి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఈరోజు బిహెచ్ఈఎల్ టౌన్ షిప్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ హచ్. ఐ. వి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కే. నాగభూషణం డిప్యూటీ పారామెడికల్ విశ్రాంత అధికారి, వైద్య ఆరోగ్యశాఖ విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖిత్ అంజూమ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నాగభూషణం మాట్లాడుతూ ప్రపంచంలో కొన్ని రకాల వ్యాధులు, వైరస్ లకు ఎన్నో సంవత్సరముల నుండి మందులను కనిపెట్టలేకపోతున్నాము అన్నారు.1980లో హెచ్ ఐవి ఎయిడ్స్ వైరస్ ను గుర్తించినప్పటికీ నేటి వరకు ఈ వైరస్ శాశ్వత నివారణకు మందును కనిపెట్టలేక పోతున్నము. కాని కొన్ని రకాల మందులతో ఈ వ్యాధిని కంట్రోల్ చేయగలుగుతున్నాము. ఈ వ్యాధి బారిన పడ్డవారు మందులు వాడటం ద్వారా పది సంవత్సరములు బ్రతుక గలుగుతున్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల ఈ హ్యూమన్ ఇమ్మినో డిఫిషియన్సీ వైరస్ నుండి తప్పించుకోవచ్చు అని అన్నారు. ఈ వ్యాధి బారిన పడి ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది మరణిస్తున్నారు. దీంతో ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం, కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడం జరుగుతుంది. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు 1988 డిసెంబర్ 1వ తారీఖున నుండి ప్రతి సంవత్సరము ఒక నినాదంతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం గుర్తుంచుకోండి కట్టుబడి ఉండండి ఈ ఎయిడ్స్ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఫర్హాత్, డాక్టర్ ఆర్ వీ జీ కే. మోహన్, డాక్టర్ జ్యోతిర్మయి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణుప్రసాద్, జనార్ధన్, బాలన్న, జిల్ మల్లేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన భరతనాట్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు బెంగళూరు నుండి విచ్చేసిన కళాకారులతో భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. విన్సన్ట్ పాల్ తన భరతనాట్య ప్రదర్శనలో భాగంగా గణేశా స్తుతి, దేవర్ణమా, సాధించెనే పంచరత్న కృతి, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నృత్యంతరంగ అకాడమీ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ కర్ణాటక గురువర్యులు, పూర్ణిమ శిష్య బృందం, ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.పుష్పాంజలి, అలరిపు, జాత్స్వరం, మురుగన్ కవిత్వం,భాగ్యదా లక్ష్మి, వర్ణం, దేవర్ణమా, భోశంభో, నారాయణా హరి, ప్రదోష సమయమిది, లయ కవిత్రై, మంగళం అంశాలను ప్రదర్శించి చూపరులను ఎంతగానో మెప్పించారు.

## కౌంటింగ్ కోసం గచ్చిబౌలి స్టేడియం సర్వం సిద్ధం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గ కౌంటింగ్ కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 732587 మంది ఓటర్లు ఉండగా అందులో 357812 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుష ఓటర్లు 3 లక్షల 88 వేల 482 మంది ఉండగా లక్ష 87వేల 251 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళ ఓటర్లు 3 లక్షల 43వేల 876 మంది ఉండగా వారిలో లక్ష 70వేల 176 మంది ఓటు వేశారు.థర్డ్ జెండర్లు 149 మంది ఉండగా అందులో 22 మంది ఓటు వేశారు. ఈ ఓట్ల లెక్కింపునకు సంబంధించి గచ్చిబౌలి బలయోగి స్టేడియంలో ఆదివారం ఉదయం 8:00 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు జరగనుండగా ఈ ఓట్ల కోసం 7 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఈ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఫలితం ఉదయం 9:30 గంటలకు వెలువడే అవకాశం ఉంది. ఈవీఎంల ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 28 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఇందులో 14 టేబుల్స్ ఒక హాల్ లో మరో 14 టేబుల్స్ మరో హాల్ లో మొత్తం రెండు హాల్స్ లలో కౌంటింగ్ జరుగనుంది.మొత్తం 23 రౌండ్లు కౌంటింగ్ జరుగనుంది,ఉదయం 10:30 గంటలకు మొదటి రౌండ్ ఫలితం వెలువడే అవకాశం ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఒక్కో టేబుల్ కు ఒక అబ్జర్వర్, అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లు ఉంటారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటుండగా అటు కౌంటింగ్ కేంద్రాల బయట ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

# అభ్యర్థుల భవిత మరికొన్ని గంటల్లో తేలనుంది

### ఓట్ల లెక్కింపుకు అధికారులు సర్వం సిద్ధం
### ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.
### అభ్యర్థుల్లో టెక్షన్ , అంతుచిక్కని ఓటర్ల నాడీ
### ఈవీఎంల్లో దాగిఉన్న అభ్యర్థుల భవిష్యత్తు
### ప్రతి గంట నరాలు తెగి ఉత్కంఠ






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యి రెండు రోజుల సమయం గడిచిన నేపథ్యంలో ప్రజలందరూ ఒకే అంశం పై చర్చ తెర మీదికి వచ్చింది. మూడు జాతీయ పార్టీల ఆలోచనలను తలకిందులు చేసే విధంగా ప్రజలు తీర్పు రానుందని గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరి నోట్లో ఇదే మాట వినిపిస్తుంది.రెండు పర్యాయాలు బీఆర్ఎస్ అధికారం చేపట్టి తర్వాత జాతీయ ప్రాజెక్టు అంటూ, సంక్షేమ పథకాల పేరుతో, ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తూ వివిధ నియోజకవర్గంలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరుతో వందల కోట్లు కొల్లగొట్టారని ఆరోపణలు మూట కట్టుకున్నారు. ఉదాహరణకి ఇసుక రవాణా,అటవీ ప్రాంతంలో ఉన్న విలువైన సంపద,మద్యం ధరలను ఇష్టానుసారంగా పెంచి అస్మద్దీయులకు కట్టబెట్టిన సర్కారు ఇవే కాకుండా సంక్షేమ పథకాల్లో,డబల్ బెడ్ రూమ్, దళిత బంధులో కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపణలు తెరమీదకి వచ్చాయి.దీనితో విసిగిపోయిన ప్రజానీకం సార్వత్రిక ఎన్నికల్లో వారి ఓటు హక్కుతో బుద్ధి చెప్పుతూ,గద్దె దించాలని ప్రత్యామ్నాయ పార్టీకి ఓటు వేసి రాష్ట్ర వ్యాప్తంగా హస్తము గాలి వీచే విధంగా ఓటర్లు తమ తీర్పును వెల్లడించారని స్పష్టంగా తెలుస్తోంది.మరికొన్ని గంటల్లో అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తు వెల్లడి కానున్న సందర్భంలో అభ్యర్థుల్లో నరాలు తెగిపోయే ఉత్కంఠ నెలకొంది.నవంబర్ 30 వ తేదీన జరిగిన ఎన్నికలు, డిసెంబర్ 3న ఫలితాల వెల్లడికి మధ్య సమయంలో అభ్యర్థులు ఇంటి ఇలవేల్పులకు పూజలు వ్రతాలు హోమాలు చేపట్టి దేవుడి కృపకుపాత్రులయ్యారు.

### కూకట్ పల్లి నియోజకవర్గం..

కూకట్పల్లి నియోజకవర్గంలో రెండు పర్యాయాలు గెలిచిన అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత తొమ్మిదినరేళ్లుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ 9 డివిజన్లో నెలకొన్న సమస్యలని దశలవారీగా పరిష్కరిస్తూ స్థానిక ప్రజల మనస్సును గెలుచుకున్న కృష్ణారావు 9 డివిజన్లో రిజర్వాయర్ల ఏర్పాటుతో నీటి ఎద్దడికి చెక్ పెట్టి,ప్రధాన కూడల్లో ట్రాఫిక్ సమస్యను నిర్మూలించాలని ఫ్లైఓవర్లను నిర్మించి ప్రజా రవాణా సౌకర్యానికి అన్ని సౌకర్యాలు కల్పించి సజావుగా ప్రయాణం చేసేందుకు మార్గాలను సుగమం చేశారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తన గెలుపుకు ప్రజలు పెద్దపీట వేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### బండి రమేష్,కాంగ్రెస్ అభ్యర్థి కూకట్ పల్లి..

గతంలో బిఆర్ఎస్ లో కీలక పాత్ర పోషించిన బండి రమేష్, 2018 ఎన్నికల్లో శేరిలింగంపల్లి టికెట్ ఆశించి బంగపడ్డారు. పార్టీ పెద్దల ఆదేశాల మేరకు కూకట్పల్లి ఇన్చార్జి బాధితులు చేపట్టి, మాధవరం కృష్ణారావు గెలుపు కోసం వ్యూహాలు రచించి సఫలమయ్యారు.2018 నుండి 2023 వరకు టిఆర్ఎస్ పార్టీలో తనకు గుర్తింపు లభించకపోవడం తో మనస్థాపానికి గురైన ఆయన హస్తం గూటికి చేరారు.2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికల బరిలో నిలిచి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి మాధవరం కృష్ణారావుకు ప్రత్యర్థిగా ఎన్నికల్లో నిలిచారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా హస్తం గాలివీస్తున్న నేపథ్యంలో బండికి కలిసొచ్చే అంశమైన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి.

### ముమ్మి రెడ్డి ప్రేమ కుమార్, బీజేపీ జనసేన అభ్యర్థి

పవన్ కళ్యాణ్ ప్రాబల్యం యువత ఓటు బ్యాంకు జనసేనకు అనుకూలంగా ఉండడం టిఆర్ఎస్ కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకు అవకాశం ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి.కూకట్ పల్లి నియోజకవర్గంలో మొత్తం 2,50,287 ఓట్లు పోల్ కాగా,1,29,880 పురుష ఓటర్లు ఓటువేశారు,1,20,391 మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.
ఇతరులు 16 మంది ఉన్నారు.ఇక ఓట్ల లెక్కింపుకు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు,మొత్తం 20 టేబుల్స్ ఏర్పాటు చేసి 21 రౌండ్స్ లో ఓట్ల లెక్కింపు చేయనున్నారు. సాయంత్రం 4 గంటలకు తుది ఫలితమం వెల్లడయ్యే అవకాశము ఉంది.లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచల భద్రతను ఏర్పాటు చేశారు..

### సనత్ నగర్ నియోజకవర్గము తలసాని వర్సెస్ కోట..

సనత్ నగర్ నియోజకవర్గంలో డబల్ బెడ్రూంలో పంచాయతీ అధికార పార్టీకి తలనొప్పిగా పలు అంశాలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తల దూర్చడం, తెలంగాణ ఉద్యమకారుడుపై చేయి చేసుకోవడం తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ప్రతికూలంగా మారాయని స్థానిక ఓటర్లు గుసగుసలు పెడుతున్నారు. అదే నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరడంలో అతిశయోక్తి లేదు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కోట నీలిమ తలసాని శ్రీనివాస్ యాదవ్ కు కొరకరాని కొయ్యగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అవా కొనసాగుతుంది ఈ నేపథ్యంలో తలసాని కోటరిలో కోట నీలిమ అడుగుపెట్టి, చట్టసభల్లో అవకాశాన్ని దక్కించుకునేందుకు అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.సాధారణ ఎన్నికల్లో 2 లక్షల 49 వేల 22 మంది ఓటర్లు ఉండగా లక్ష 29 వేల 387 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపుకోసం ఉస్మానియ యూనివర్సిటీలో ఈవీఎంలను భద్ర పరిచారు.లెక్కింపుకోసం 14 టేబుల్స్ ఏర్పాటు
చేశారు,26 రౌండ్ లో ఓట్ల లెక్క పూర్తి కానుంది.

### కంటోన్మెంట్ నియోజకవర్గం..

టిఆర్ఎస్ అధికార పార్టీకి చెందిన అభ్యర్థిగా సాయన్న కుమార్తె లాస్య నందిత,బిజెపి అభ్యర్థిగా శ్రీ గణేష్ బరిలో నిలవగా,ఈ ఇరువురి ఆడియోలు వీడియోలు లీకేజీలు బయటికి రావడము, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం నవంబర్ 25 నుండి 28 వరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలో రాజకీయము రసవత్తరంగా కొనసాగింది.ఈ ఇరువురి మధ్యనే మాటల యుద్ధం ఒకవైపు ఎన్నికల పోరు మరొకవైపు అన్నట్లు సాగడమే కాకుండా,మరోవైపు సర్వేలు కూడా వీరు ఇరువురి మధ్యనే గట్టి పోటీ ఉంటుందని సర్వేలు తెలిపాయి. ప్రజాయుద్ధనౌక దివంగత విప్లవ గాయకుడు వీరల గుమ్మడి గద్దరన్న కూతురు వెన్నెల చాపకింద నీరులా సైలెంట్ ఓటింగ్ తో ఇద్దరికీ పోటీ ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సినఅవసరం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఎన్నికల్లో లక్షా 23వేల 776 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తం 14 టేబుల్స్ ఏర్పాటు చేసి 17 రౌండ్ లో తుది ఫలితం వెల్లడికానుంది.వెస్లీ సిఎస్ఐ కాలేజ్ లో ఓట్ల లేక్కింపుకు సర్వం సిద్ధం.కేంద్రం వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేశారు.ఈసీ అనుమతి పొందిన వారు మాత్రమే లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతిస్తారు.ఈ ఎన్నికల్లో మొత్తం 2 లక్ష 50 వేల 733 మంది గాను, లక్ష 23 వేల 766 మంది ఓటర్లు ఓటు వేశారు.మహిళలు 61వేల 761 మంది,పురుషులు 62 వేల 12, ఇతరులు ముగ్గురు ఉన్నారు.

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

### 144 సెక్షన్ పరిధిలో కౌంటింగ్ కేంద్రాలు
### గెలుపుపై అభ్యర్థుల్లో టెన్షన్
### ఈవీఎంలలో దాగిఉన్న అభ్యర్థుల భవిష్యత్
### అంతుచిక్కని ఓటరు నాడి-కుత్బుల్లాపూర్‌లో తీవ్ర ఉత్కంఠ







కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) గత నెల రోజులుగా జరుగుతున్న హోరాహోరీ ఎన్నికల సంగ్రామం నేటి ఫలితాలతో తీవ్ర ఉత్కంఠకు తెరపడనుంది. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ నుండి మొదలుకుని గత నెల రోజుల పాటు అలుపెరుగకుండా సమయాన్ని ఎక్కడ కూడా వృథా చేయకుండా బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు కే.పి వివేకానంద, కొలన్ హన్మంత్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్‌లు తమ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళానాయకురాళ్లు అనుచర గణంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్, జీహెచ్ఎంసీ డివిజన్లలో, అన్ని కాలనీలలో తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కుత్బుల్లాపూర్‌లో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వివేకానంద తాను నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ది చేశానని, ప్రజలు తిరిగి తననే గెలిపిస్తారని ధీమాతో ఉండగా గత నెల రోజుల క్రితం ఎన్నికల సమయంలో ఎన్టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన గెలుపెవరిది సమావేశంలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ ప్రభుత్వ భూముల కబ్జాలపై ప్రస్తావించగా ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి ఎమ్మెల్యే వివేకానంద్ ఒక్కసారిగా కూన శ్రీశైలంగౌడ్ గొంతు పట్టుకొని దాడికి పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఒకింత కలిసిరాని అంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి తన ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ కోట్లు సంపాదించారని, కేవతం ధనార్జనే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేశారని ఆరోపించారు. రోడ్లు, డ్రైనేజీ, కరెంటు వ్యవస్థలు సరిగా లేవని, బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని, ఖచ్చితంగా కుత్బుల్లాపూర్‌లో తానే ఎమ్మెల్యేగా గెలుస్తానని కొలన్ హన్మంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కూడా గతంలో నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజా సమస్యలపై అనేక నిరసనలు, ధర్నా కార్యక్రమాల్లో పాల్గొని తన గళంతో బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టారు. సీనియర్ నాయకులు, మంచి మాస్ ఫాలోయింగ్ ఉన్న కూన శ్రీశైలంగౌడ్ బీజేపీ అభ్యర్థి అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ప్రజల్లో కలియతిరగడం కలిసివచ్చే అంశం కాగా ఓసారి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉన్న తనకే కత్బుల్లాపూర్ ప్రజలు పట్టం కడతారని కూన శ్రీశైలంగౌడ్ ధీమాతో ఉన్నారు. వేచి చూద్దాం... ఎవరి అదృష్టం ఎంతో, ప్రజలు ఎవరిని ఎమ్మెల్యేగా నిర్ణయించారో నేటి ఫలితాలతో తేలనుంది.

## డిసెంబర్ రెండోవ వారంలో
# జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు



**నాగర్ కర్నూల్** విద్యార్థులలో సృజనాత్మక శక్తి వెలికి తీసి వారిలోని ఆలోచన శక్తిని, సైన్స్ పరిజ్ఞాన పరిశీలనా నైపుణ్యాన్ని మరియు ప్రయోగ నైపుణ్యాలను పెంపొందిస్తూ భావి శాస్త్రవేత్తలను తయారు చేయడానికి అవకాశం కలిగించే జిల్లాస్థాయి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన డిసెంబర్ రెండవ వారంలో నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రింద తెలియపరిచిన ప్రదర్శనలో నిర్వహించు అంశాల వారీగా విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని సూచించారు.
ప్రధాన అంశము:; సమాజం కోసం శాస్త్ర సాంకేతిక విద్య
**ఉప అంశాలు:**
1. ఆరోగ్యం 2. పర్యావరణహిత జీవన విధానం 3. వ్యవసాయం 4. కమ్యూనికేషన్ మరియు రవాణా 5. గణన నైపుణ్యం
జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల నుండి పైన తెలిపిన అంశాల నుండి ఉన్నత పాఠశాల నుండిఏవేని రెండు ప్రదర్శనలు ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఒక ప్రదర్శన తప్పకతీసుకురావాలని డి ఈ ఓ అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన (బఞతివనిఞవ టజీతితీ)లోనే గత విద్యా సంవత్సరం ఎంపికైన 66 ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలు కూడా ప్రదర్శించవలనని డిఈఓ సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు విద్యార్థులకు సెమినార్ ను కూడా నిర్వహిస్తారని అన్నారు.సెమినార్ అంశము:: ఆరోగ్య మరియు సుస్థిరమైన భూగ్రహం కోసం- చిరుధాన్యాలు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రదర్శనలు ప్రదర్శించేటట్లు సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని టవనీ సూచించారు.మరిన్ని వివరములకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలి ఆయన కోరారు.

# అనంతపురంలో కిలాడి లేడీస్

**అనంతపురం :** ఉపాధి కోసం ఇంట్లో బట్టల దుకాణం నడుపుతున్నారా? అయితే జాగ్రత్త? షాపింగ్ అంటూ వచ్చి దుకాణంలో ఉన్న విలువైన వస్తువులను కాజేసి ఉడాయిస్తున్నారు. సాధారణంగా దొంగతనాలు ఎవరూ లేని సమయం లోనో.. రాత్రి సమయం లోనో జరుగుతుంటాయి. కానీ కొందరు కిలాడీలు ఎంతో చాకచక్యంగా పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్నారు. షాపింగ్ అంటూ వచ్చిన విలువైన చీరలతో ఉడాయించారు కొందరు మహిళలు. ఈ ఘటన అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంది. అనంతపురం జిల్లా లోని నార్పల మండలం లోని కేశేపల్లిలో కేశవ, జానకి దంపతులు ఇంట్లోనే బట్టల షాపు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు కారులో వచ్చి ఆ ఇంటిముందు ఆగారు. దుకాణంలోకి వెళ్లి ఇంట్లో పెళ్లి ఉంది చీరలు కావాలి చూపించమన్నారు. ఖరీదైన పట్టుచీటరలు చూపించమన్నారు. వారి వద్ద ఉన్న మంచి ఖరీదైన పట్టుచీరలు అన్నీ వారికి చూపించారు. చీరలు చూస్తున్న మహిళల్లో ఓ మహిళ కాస్త మంచినీళ్లు కావాలని చీరలు చూపిస్తున్న వ్యక్తిని అడిగింది. నీళ్లు తీసుకు రావడానికి లోపలికి వెళ్లగానే చీరలన్నీ బ్యాగులో సర్దేసి అక్కడినుంచి ఉడాయించారు ఆ కిలాడీ లేడీలు. దుకాణం ముందు స్టార్ట్ చేసుకొని రెడీగా ఉన్న కారులో మహిళలు ఉడాయించారు. కేశవ ఇంట్లో చోరీకి ముందు పక్కనే ఉన్న మరో షాపులోకి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాలు ఉండటంతో అక్కడినుంచి వచ్చేసి సీసీ కెమెరాలు లేని కేశవ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మంచినీళ్లు తెచ్చిన యజమానికి అక్కడ మహిళలు, చీరలూ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పక్క దుకాణంలోని సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులకోసం గాలింపు చేపట్టారు.

# కింగ్ మేకర్ అవుతామంటున్న బీజేపీ

**హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల్లో 18 నుంచి 22 సీట్ల వరకు గెలుస్తామని బీజేపీ నేతలు ఆశాభావంతో ఉన్నారు. పార్టీ బలంగా ఉన్న ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో 10 నుంచి 12 సీట్లు గెలుస్తామని బీజేపీ నేతలు లెక్కలేసుకుంటున్నారు. అలాగే గ్రేటర్ పరిధిలో 4, రంగారెడ్డి, వరంగల్, మెదక్ జిల్లాల్లో ఒక్కొక్క సీటు గెలుపుపై ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సాగర్ కేంద్రంగా ఏపీ పోలీస్ వర్సెస్ తెలంగాణ పోలీస్ క్షేత్రస్థాయి సమాచారం, పార్టీ నాయకుల నుంచి సేకరించిన వివరాల ప్రకారం బీజేపీ ముఖ్యనేతలు పార్టీ గెలిచే స్థానాలపై ఓ అంచనాకు వచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బీజేపీ ముఖాముఖిగా పోటీపడుతున్న సీట్లతో పాటు, ఈ మూడుపార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొన్న నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల అనూహ్య ఫలితాలు వస్తాయని గట్టిగా నమ్ముతున్నారు. కనీసం 25 నుంచి 30 సీట్లలో గట్టి పోటీనివ్వడంతో పాటు, పార్టీ బలంగా ఉన్న చోట్ల ఓటింగ్ శాతం పెరగడం ద్వారా.. 15 నుంచి 20 శాతం దాకా బీజేపీ ఓటింగ్ శాతం నమోదు చేస్తుందని విశ్వసిస్తున్నారు. అభ్యర్థులు పోటీ చేసిన 111 నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరగడం, ఇతర సానుకూల అంశాలపై బీజేపీ నేతలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రేపు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అధికారికంగా వెలువడ్డాక వాస్తవ పరిస్థితిని బేరీజు వేయాల్సి ఉంటుందని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

# నివురుకప్పిన నిప్పులా ఏజెన్సీ ప్రాంతం

**రాజమండ్రి :** ఏజెన్సీ నివురుగప్పిన నిప్పులా మారింది.. గోదావరి పరివాహక ప్రాంతంలో ఖాకీలు డ్రోన్ కెమెరాలతో డేగ కన్ను పెట్టారు 08 వ తేదీ వరకు జరిగే ఖఒఉం వారోత్సవాలను విజయవంతం చేయాలని మావోయిస్ట్ లు పిలుపు నివ్వడంతో ఏజెన్సీలో హై అలెర్ట్ కొనసాగుతుంది. ఖఒఉం వారోత్సవాల సందర్భంగా మావోయిస్టులు ఏదైన విధ్వంసానికి పాల్పడవచ్చనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. ఒకవైపు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు, మరోవైపు కమాండ్ కంట్రోల్ డ్రోన్ కెమెరాలతో మావోయిస్టుల కదలికలను పసిగడుతున్నారు.పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ( ఖఒఉం) వారోత్సవాలను మావోయిస్టు పార్టీ ప్రతిఏటా డిసెంబర్ 02 నుంచి 08వ తేదీ వరకు నిర్వహిస్తుంది. ఈ వారోత్సవాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలపునిస్తూనే.. మావోయిస్టులు వారోత్సవాల సందర్భంగా ఏదో ఒక విధ్వంసం సృష్టించేందుకు ప్లాన్ చేస్తుంటారని చెబుతుంటారు. పోలీస్ ఇన్ ఫార్మర్లను హతం చేయడం, బ్లాస్టింగ్ లకు ప్లాన్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఈసారి ముందస్తుగా అప్రమత్తమయ్యారు.ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై డేగ కన్ను పెట్టారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. అడవులను జల్లెడ పడుతున్న పోలీసులు డ్రోన్ కెమెరాలతో మావోయిస్టుల కదలికలను పసి గడుతున్నారు. ముఖ్యంగా ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం మండలాల్లో హై అలెర్ట్ కొనసాగుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మహాముత్తారం, పలిమెల, కాటరం, మల్హర్ మండలాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గోదావరి తీర ప్రాంతం, మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో సెర్చ్ చేస్తున్నారు.ఇప్పటికే మావోయిస్ట్ యాక్షన్ టీమ్ విధ్వంసానికి వ్యూహరచన చేస్తున్నారనే సమాచారంతో పోలీస్ నిఘావర్గాలు అప్రమత్తమయ్యాయి. టార్గెట్స్, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లను అప్రమత్తం చేశారు. దీంతో అడవుల్లో అలజడి మొదలైంది.. గుత్తికోయ గూడేలపై కూడా డేగ కన్ను పెట్టారు. మరోవైపు మావోయిస్టుల లేఖలు కలకలం రేపుతున్నాయి.. వారోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రత చర్యలు చేపట్టారు.

## గోవిందరాజ స్వామి ఆలయంలో
# ఆక్టోపస్ మాక్ డ్రిల్

**తిరుపతి** తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో ఆక్టోపస్ దళం మాక్ డ్రిల్ నిర్వహించింది. ఉగ్రవాదులు చొరబడితే ఎలా ఎదుర్కోవాలి? భక్తుల ను ఎలా రక్షించాలి? అనే దాని పై ఈ డ్రిల్ చేశారు. ఆక్టోపస్ దళాలు రాష్ట్రంలోని వివిధ ప్రముఖ స్థలాలు, ఆలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏటా ఈ డ్రిల్స్ నిర్వహించడం పరిపాటి. ఆక్టోపస్ ఎస్పీ బి.రవిచంద్రన్ పర్యవేక్షణలో బీఎస్పీ బి.కృష్ణ ఆధ్వర్యంలో ఇక్కడ మాక్ డ్రిల్ నిర్వహించారు.

ఉగ్రదాడి జరిగితే ఎలా వ్యవహరించాలనే దానిపై ఆలయ సిబ్బందికి, సివిల్ పోలీసులకు, రిజర్వు పోలీసులకు, వైద్య సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మునికృష్ణారెడ్డి, ఏవీఎస్ఓ నారాయణ, వీఐ వెంకటరమణారెడ్డి, సూపరింటెండెంట్లు నాగరాజు, మోహన్, ఏఈ మురళీమోహన్, ఆక్టోపస్ ఇన్స్పెక్టర్లు రాంబాబు, కేవీఎస్.రామకృష్ణ, ఎం.రవిబాబు, శివారెడ్డి, అగ్రిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# బైకును కాల్చివేసిన దుండగులు

**నంద్యాల** నంద్యాల జిల్లా పాములపాడు మండలం భానుముకుల టర్నింగ్ ఆంజనేయు స్వామి విగ్రహం వద్ద పార్కింగ్ చేసిన పల్సర్ బైక్ ను గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి దగ్ధం చేసారు. దగ్ధం చేసిన బైకు భానుముక్కుల గ్రామానికి చెందిన శివ నాయక్ అనే వ్యక్తికి చెందినది. ఇద్దరు వ్యక్తులు వచ్చి వెళ్ళినట్టు అక్కడే వున్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కొల్లు రవీంద్రపై మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని

**మచిలీపట్నం** కొల్లు రవీంద్ర కు దేవుడు ఒక శాపం యిచ్చాడు సిగ్గు లేకుండా మాట్లాడటం. బందరు అభివృద్ధిలో నువ్వు చేసింది ఏమిటో నేను చేసింది ఏమిటో శ్వేత పత్రం విడుదల చేద్దామా అని మాజీ మంత్రి పేర్ని నాని టీడీపీ నేత కొల్లు రవీంద్రపై మండిపడ్డారు. సామాజిక సాధికారిక యాత్ర విజయంతం పై పట్టలేనంత కోపం ఈర్ష్య,ద్వేషం తో తన కడుపు మంట అంత అబద్ధాలు మాట్లాడుతూ తీర్చుకుంటున్నాడు. మదరాసు స్థలంపై ఒక సంస్థకు యిచ్చే స్థలం ఒక వ్యక్తి పేరు మీద అదికూడా మి పార్టీ కౌన్సిలర్ కుమారుడి పేరు మీద యిచ్చావు. పోర్ట్ విషయంలో కట్టని పోర్ట్ కి 8.70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టావ్, కనీసం పైలాన్ కట్టిన స్థలం కూడా ఒక పేద రైతు వద్ద బలవంతంగా లక్కున్నారు. పేద ప్రజల స్థలాలు తీసుకొని 11 వేల ఏకరాలలో పోర్ట్ అని ఎలక్షన్ కోడ్ వచ్చే 10 రోజుల ముందు శంఖుస్థాపన చేశావ్. మెడికల్ కాలేజీ నా హాయం అంటున్నావు ఏ మాత్రం సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావ్, కనీసం ఒక్క జీఓ అయిన యిచ్చావా అయితే చూపించని అన్నారు.ఈరోజు పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అంటే పేర్ని నాని,జగన్మోహన్ రెడ్డి చలువ కదా. ఎవరో బ్రతుకుదేరువు కోసం వచ్చిన ఒకడు రాసిన స్క్రిప్ట్ నీ చదువుతూ అబద్ధాలు చెప్పడం కాదు. యిప్పటి వరకు బస్సు యాత్ర బాగానే జరిగింది అని అనుకుంటున్నాము, కానీ నీ ఏడుపు చూసి బ్రహ్మాండంగా జరిగిందని అనుకుంటున్నాము. సిగ్గులేని రాజకీయాలు ఆపి నిజాయితీ రాజకీయాలు చేయండి. నేను నా కొడుకుని క్రొత్తగా ప్రమొట్ చేసుకోవడం ఏంటి గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు, ఈ నియోజకవర్గానికి పార్టీకి ఇంఛార్జి గా వున్నాడు కాబట్టి ఆయన అధ్వర్యంలో జరిగిందని అన్నారు.

## నేడు హాకీ మాంత్రికుడు
# మేజర్ ధ్యాన్ చంద్ వర్ధంతి

హాకీ వీరుడుగా, హాకీ మాంత్రికుడుగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేజర్ ధ్యాన్ చంద్ 29 ఆగస్టు 1905న ప్రయాగలో జన్మించారు. ఆయన జయంతి రోజుని జాతీయ క్రీడా దినంగా మనం జరుపుకుంటాం.1926 నుంచి 1948 వరకు 22 సంవత్సరాలలో ఆయన కెరీర్‌లో 400 అంతర్జాతీయ గోల్స్ కలిపి మొత్తం 1,000 గోల్స్ సాధించాడు. ధ్యాన్ చంద్ నాయకత్వంలో, భారత హాకీ జట్టు అనేక విజయాలు సాధించింది.ఆయన 1928, 1932, 1936లో భారతదేశానికి 3 ఒలింపిక్ బంగారు పతకాలు సాధించంలో ముఖ్య పాత్ర పోషించాడు. మూడు సార్లు వరుసగా ఒలింపిక్ బంగారు పతకాన్ని గెలుచుకొని తన పేరు చరిత్ర పుటలలో ఎక్కించుకున్నారు. తన క్రీడా పాటవం ద్వారా ప్రపంచదేశాలలో భారత విజయ పతాకాన్ని రెపరెపలాడించినధ్యాన్ చంద్ జీవిత విశేషాలను కొన్నింటినిగుర్తుచేసుకుందాం.1. 1928లో అంస్టర్డామ్, 1932 లాస్ ఏంజిల్స్, 1936 బెర్లిన్ లలోజరిగిన ఒలంపిక్ క్రీడలలో ధ్యాన్ చంద్ నాయకత్వంలోని హాకీజట్టుస్వర్ణపతకాలను సాధించింది. ఈ క్రీడలలో జరిగిన మొత్తం 48 మ్యాచ్ లనూ భారత హాకీ జట్టుగెలుపొందడం విశేషం. భారత హాకీజట్టుకి ప్రపంచంలో 20 ఏళ్ళ పాటుఎదురే లేకపోయింది. భారత్ తో తలబడిన అన్ని మ్యాచ్లలోనూ అమెరికా అతి ఘోరంగా పరాజయం పాలయ్యింది. ఇదిజీర్ణించుకోలేని అమెరికా కొన్నేళ్ళ పాటు దేశంలో హాకీనినిషేధించింది. ఇంతకన్నా అద్భుత విజయం ప్రపంచక్రీడారంగంలో ఇంకేముంటుంది?. జర్మన్ తో జరిగిన ఒక మ్యాచ్ లో జర్మన్ గోల్ కీపర్ధ్యాన్ చంద్ ని బాగా గాయపరిచాడు. ఇందుకు తగినవిధంగా బదులు తీర్చుకోవాలని ధ్యాన్ చంద్ తనజట్టుకి సూచించేడు. అంతే .. ప్రతిసారీ బంతిని భారతజట్టు గోల్ దాకా తీసుకువెళ్ళి గోల్ చెయ్యకుండావదిలేసింది. భారత క్రీడాకారులు ఇలా చెయ్యడంతో జర్మన్ క్రీడాకారులకు, జర్మన్ ప్రేక్షకులకు తలకొట్టేసినట్లయ్యింది. జర్మన్ నియంత హిట్లర్ ఆ ఆటను ప్రత్యక్షంగా తిలకిస్తున్నాడు. హిట్లర్ సాక్షిగా జర్మన్ ఆటగాళ్ళను సవాలు చేయడం అక్కడున్నవారందరినీ ఆశ్చర్యపరిచింది. ధ్యాన్ చంద్ చూపిన తెగువ హిట్లర్ ని ఆకర్షించింది. ధ్యాన్ చంద్ కి జర్మన్ నియంత హిట్లర్ వీరాభిమాని. తనదేశం తరపున ఆడమనీ, జర్మన్ పౌరసత్వం ఇస్తాననీ, కోరినంత ధనం ఇస్తాననీ, తన సైన్యంలో పెద్దహోదా ఇస్తాననీ హిట్లర్ ధ్యాన్ చంద్ ని ఆహ్వానించాడు. కానీధ్యాన్ చంద్ తాన దేశం కోసమే గాని డబ్బు కోసం ఆడటంలేదనీ చెప్పి హిట్లర్ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. మనదేశానికి స్వాతంత్ర్యం రాక ముందే భారతజయకేతనాన్ని దేశం వెలుపల (జర్మనీలో) ఎగురవేసిన ఏకైక భారతీయుడు ధ్యాన్ చంద్. మన దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ వారు మన పతాకాన్ని ఇతర దేశాలకు తీసుకెళ్ళనిచ్చేవారు కాదు. కానీ ధ్యాన్ చంద్ ఎవరు గుర్తించకుండా తన నైట్ డ్రెస్ లో జెండాని దాచి జర్మనీలో ఎగురవేయడానికి తీసుకెళ్ళాడు. ఇందుకు ఎంతో ధైర్యం కావాలి. జర్మనీలో భారత పతాకాన్ని ఎగురవేయడంపై ఆగ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం ధ్యాన్ చంద్ ని అరెస్టుచెయ్యాలని ప్రకటించింది. అయితే జర్మనీలో ధ్యాన్చంద్ అరెస్ట్ కాబడకుండా హిట్లర్ జాగ్రత్తలు తీసుకున్నాడు. క్రీడారంగంలో భారతదేశానికి అంతర్జాతీయంగా ఖ్యాతినార్జించి పెట్టిన ధ్యాన్ చంద్ తన చివరి రోజులలోఎటువంటి గుర్తింపు లేకుండా కడు దుర్భరజీవితాన్ని గడిపేడు. పొట్ట నింపుకోవడానికి కూడా సరిపడ డబ్బుల్లేని పేదరికంలో జీవించేడు. అటువంటిసమయంలో తమ దేశాలలోని హాకీ జట్టులకు శిక్షణనివ్వమంటూ అమెరికా, జర్మనీలు ధ్యాన్ చంద్ ని ఆహ్వానించేయి. పరాయి దేశాలకు శిక్షణనివ్వడం ద్వారా భవిష్యత్తులో భారత క్రీడాకారులకు విజయాలను దూరం చెయ్యలేనని చెప్తూ ధ్యాన్ చంద్ ఆ ఆహ్వానాలను త్రోసిపుచ్చేడు. ఇటువంటి గొప్పదేశభక్తుడిని స్వతంత్ర భారత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం విచారకరం. చివరి రోజులలో ఇండియన్ ఆర్మీ అతనిని ఆదుకుంది. ఒకసారి అహ్మదాబాదులో జరిగిన హాకీ మ్యాచ్ చూడటానికి ధ్యాన్ చంద్ వెళ్తే అతనిని గుర్తించకపోవడం వల్ల స్టేడియం లోనికి వెళ్ళనివ్వలేదు. అదే స్టేడియంలో ఆమ్యాచ్ ని జవహర్లాల్ నెహ్రూ తిలకిస్తూన్నాడు. మన దేశంలో ఏమాత్రం గుర్తింపుకు నోచుకోని ధ్యాన్చాంద్ ని స్వాతంత్ర్యానికి పూర్వమే ఏభైకి పైగా దేశాలు 400కి పైగా అవార్డులతో సత్కరించేయి. 1979 డిసెంబర్ 3 న ధ్యాన్ చాంద్ స్వర్గాస్తులయ్యారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల
# ఫలితాలపై జోరుగా బెట్టింగ్

**హైదరాబాద్** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఎగ్జిట్ పోల్స్‌లో కూడా స్పష్టత రాకపోవడంతో ఈ ఫీవర్ ఏపీ, కర్ణాటకకు సైతం తాకింది. దీంతో బెట్టింగ్ జోరందుకున్నది. నియోజకవర్గాలు, అభ్యర్థుల వారీగా భారీగా పందేలు కాస్తున్నట్టు తెలుస్తున్నది. చాలామంది బీఆర్ఎస్ గెలుపు, కేసీఆర్ వ్యూహరచనపై నమ్మకం పెట్టుకున్నట్టు సమాచారం. ఒక్కో బెట్టింగ్ రూ.10 లక్షలు మొదలుకొని కోటికి పైగా నడుస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.ముఖ్యంగా ఏపీకి చెందిన కొందరు పందెం రాయుళ్లు భారీస్థాయిలో బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు నిఘా వర్గాల ద్వారా తెలిసింది. అటు ఏపీతో పాటు ఇటు తెలంగాణలో సైతం బెట్టింగ్ ఊపందుకున్నది. నియోజకవర్గ అభ్యర్థిపై బెట్టింగ్‌తో పాటు కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బెట్టింగ్‌లకు దిగుతున్నారు. ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే అంశంపై జోరుగా బెట్టింగ్‌లు నడుస్తున్నట్టు సమాచారం. పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

# ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఓడిస్తా



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగ యువత కోసం అంటూ స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగిన యూట్యూబ్ స్టార్ శిరీష (బర్రెలక్క) ను ఇతరులు స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక మహిళా యూట్యూబ్ స్టార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తా అంటున్నారు. తెలంగాణలో బర్రెలక్క మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో తాను కూడా నిరుద్యోగ యువత కోసం పోటీ చేస్తానని చెబుతున్నారు.శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన దాసరి కవిత అలియాస్ జుమ్‌చక జుమ్‌చక స్టార్ ఏపీలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానంటున్నారు. ముఖ్యంగా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఓడిస్తానని జుమ్‌చక జుమ్‌చక స్టార్ సవాల్ చేస్తున్నారు. కవిత పది హామీలతో ఏకంగా మ్యానిఫెస్టో కూడా రిలీజ్ చేశారు. కవిత యూట్యూబ్ ఛానల్‌లో కంటెంట్ లేకపోయినా కామెడీగా ఉంటుందని వ్యూస్ బాగా వస్తుంటాయి.

## భారతదేశపు మొట్టమొదటి
# రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్

**– నేడు ఆయన జయంతి**

డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. అతడు 1950 నుండి 1962 వరకు రాష్ట్రపతి బాధ్యతలను నిర్వహించాడు. ప్రజలు ఇతనిని ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలిచేవారు. అతడు భారతీయ రాజకీయ నాయకునిగా భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరాడు. అతడు బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగాడు. మహాత్మాగాంధీ మద్దతుదారునిగా అతడు 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. 1946 ఎన్నికల తరువాత అతడు ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించాడు. అతడు భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షత వహించాడు.1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత అతడు రాగ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత అతడు మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. ఒక రాష్ట్రపతిగా అతడు పక్షపాత ధోరణి లేకుండా, ఉన్నత పదవులలో ఉన్నవారు స్వతంత్రంగా వ్యవహరించేందుకుగాను కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు. ఈ పదవి అలంకారప్రాయ మైనదైనప్పటికీ అతడు భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గాను అప్పటి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాలనిచ్చేవాడు. 1957లో అతడు రెండవసారి రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవినలంకరించిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు.రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్షియను భాషలలో పండితుడు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ దగ్గరకు పంపించబడ్డాడు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసాడు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నాడు. అటు తరువాత విద్యకై పాట్నాలో తన అన్న మహేంద్ర ప్రసాద్ వద్ద ఉంటూ ఆర్.కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నాడు. మరల ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందాడు.1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసాడు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. అతడి మేథాశక్తికి ఒక ఎక్జామినర్ ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాసాడు. అతడు ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసాడు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరాడు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించాడు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళాడు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందాడు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందాడు. 1911 లో కాంగ్రెసులో చేరాడు. కానీ అతని కుటుంబ పరిస్థితి ఏమంత బాగాలేదు. కుటుంబం తన సహాయానికై ఎదురు చూస్తున్న తరుణంలో, స్వాతంత్ర్య సమరంలో పాల్గొనేందుకు అన్నగారిని అనుమతి అడిగాడు.అతడు అందుకు ఒప్పుకోక పోవటం వలన 1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వవిద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింపబడ్డాడు. బీహార్ లో సిల్క్-టౌన్ గా ప్రసిద్ధిగాంచిన భగల్‌పూర్ లో న్యాయవాద ప్రాక్టీసును చేపట్టాడు. ఏదైనా విచారణ జరుగుతున్నప్పుడు, తన వాదనకు వ్యతిరేకంగా ఎవరైనా ఉదాహరణలు చూపలేకపోయినప్పుడు, న్యాయమూర్తులు రాజేంద్ర ప్రసాదునే ఉదాహరణ ఇవ్వమని అడిగేవారు.

# జగన్ మరోసాకి సీఎం కావాలని శబరిమలైకు పాదయాత్ర

**అమలాపురం** తన కూతురు ప్రాణం కాపాడిన జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని అమలాపురం నుండి శబరిమలై కు తండ్రి పాదయాత్ర చేస్తున్నారు.అల్లవరం మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన కొప్పాడి రాంబాబు తన కుమార్తె హనీ(4) కి అరుదైన వ్యాధి సోకింది. జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని తన కుమార్తెను ఆదుకోవాలంటూ వినతి చేసారు. తక్షణమే పాపను చూసి ముఖ్యమంత్రి జగన్ కోటి రూపాయలు మంజూరు చేసారు.ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని నూట ఎనిమిది రోజులు దీక్ష చేసి అమలాపురం అయ్యప్ప స్వామి ఆలయం శబరిమలై అయ్యప్ప కొండకు పాదయాత్రగా వెళ్తున్న రాంబాబుకు మంత్రి పినిపే విశ్వరూప్ సంఘీభావం తెలిపారు. రాంబాబు చేపట్టిన పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని, ఆయన కోరుకుంటున్నారు జగనే మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని మంత్రి అన్నారు.

# కొడుకు మృతదేహం కోసం ఎదురుచూపులు

**కరీంనగర్** జీవనోపాధి కోసం అప్పులు చేసి అమెరికా వెళ్లిన తమ కుమారుడు మృత్యువాత పడగా తన పార్థివ దేహాన్ని తీసుకొచ్చేందుకు డబ్బులు లేని దిన స్థితిలో ఉన్న కుటుంబానికి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన వెలిచాల అనిల్ అనే యువకుడు తమ కుటుంబ పోషణ కోసం హోటల్ మేనేజ్మెంట్ ఉద్యోగం చేసేందుకు అమెరికాకు వెళ్లారు. తన చెల్లెలి వివాహం కోసం దాచిన డబ్బులు అనిల్ అమెరికా ప్రయాణానికి ఏర్పాటు చేసారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ, నాలుగు నెలల తరువాత అనిల్ ఉరి వేసుకుని మరణించాడు. అనిల్ మరణ వార్తతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. నిరుపేద కుటుంబం అనిల్ మృతదేహం ఇండియాకు తీసుకొచ్చేందుకు నానాయాతన పడుతున్నారు. అనిల్ మృతదేహం తెచ్చేందుకు వారు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు..

## డిసెంబరు 3న తిరుమలలో
# కార్తీక వన భోజనం



**తిరుమల** కార్తీక వన భోజన కార్యక్రమం డిసెంబరు 3వ తేది ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలోని వైభవోత్సవ మండపంలో జరుగనుంది. సాదారణంగా గోగర్భం సమీపంలో గల పార్వేటమండపంలో నిర్వహించడం ఆనవాయితీ. వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఈ ఏడాది వైభవోత్సవ మండపంలో నిర్వహించాలని టీటీడీ నిర్ణయించింది. పవిత్రమైన కార్తీకమాసంలో వనభోజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా ఉదయం శ్రీవారు ఉభయనాంచారులతో కలిసి వైభవోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 నుండి 12 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిసారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అనంతరం స్వామివారు ఆలయానికి వేంచేపు చేస్తారు.ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి అలయంలో నిర్వహించు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టీటీడీ రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారు.

# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం



**డోన్** ఓటర్ నమోదు కార్యక్రమం లో బి యల్ ఓ లు ఓటర్ కు ఉన్న సందేహలను తీర్చారు, స్థానిక కొత్తపేట జడ్పీ హై స్కూల్ లో శనివారం ఉదయం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ను డోన్ తహసీల్దార్ విద్యాసాగర్ ఆదేశాలు మేరకు జరిగింది. ఈ కార్యక్రమంను 2,మరియు 3 తేది వరకు జరుగుతుంది, డోన్ పట్టణంలో పలు వార్డులలో బూతు లెవెల్ లో జరుగుతుంది,దీనిలో కొత్త ఓటర్ నమోదు, ఫారం 6,చేర్పులు, మార్పులు, తొలగించడం కోసం ఫారం 7,8 ను ఉపయోగించలని బి యల్ ఓ లు తెలిపారు.కొత్తపేట జడ్పీ హై స్కూల్ నందు 79,89,123,124 సంబందించిన బూత్ లు ఉన్నాయి,ఓటర్ ల సందేహలను తీర్చు ఉన్న బి యల్ ఓ లుడోన్ ఉత్తేజిత ప్రతినిధి: బి యల్ ఓ లు ఓటర్ కు ఉన్న సందేహలను తీర్చారు, స్థానిక కొత్తపేట జడ్పీ హై స్కూల్ లో శనివారం ఉదయం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ను డోన్ తహసీల్దార్ విద్యాసాగర్ ఆదేశాలు మేరకు జరిగింది, ఈ కార్యక్రమంను 2,మరియు 3 తేది వరకు జరుగుతుంది, డోన్ పట్టణంలో పలు వార్డులలో బూతు లెవెల్ లో జరుగుతుంది,దీనిలో కొత్త ఓటర్ నమోదు, ఫారం 6,చేర్పులు, మార్పులు, తొలగించడం కోసం ఫారం 7,8 ను ఉపయోగించలని బి యల్ ఓ లు తెలిపారు.కొత్తపేట జడ్పీ హై స్కూల్ నందు 79,89,123,124 సంబందించిన బూత్ లు ఉన్నాయి,తెలిపిన సమాచారం ప్రకారం 89 బి యల్ ఓ సురేంద్ర సమాచారం ప్రకారం కొత్త ఓటర్ నమోదు 4, చనిపోయిన వారివి 30 మంది వి ఉన్నాయి అనీ టీడీపీ కిరణ్ 30 ఇచ్చిన వాటిలో ముందే 16 వాటిని డిలీట్ చేసాం, మిగతా వాటిని విచారణ చేసి డిలీట్ చేస్తాం అనీ తెలిపారు,79 బూత్ సంబందించిన బి యల్ ఓ బుజ్జమ్మ 3 కొత్త గా వచ్చినావి,123 బూత్ సంబందించ్చిన పావని ఏమిలేవు చెప్పారు,124 బూత్ లో కొత్తగా 8 మంది వచ్చినట్లు బి యల్ ఓ సాజిదా తెలిపారు.

# దుర్గమ్మను దర్శించుకున్న టిడిపి అధినేత చంద్రబాబు దంపతులు



**విజయవాడ** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దంపతులు శనివారం నాడు ఇంద్రకీలాద్రిలోని దుర్గమ్మను దర్శించుకున్నారు. చంద్రబాబు మాట్లాడుతూ మానవ సంకల్పానికి దేవుని ఆశీస్సులు కోసం ఈ యాత్రకు శ్రీకారం చుట్టాను. ఆదివారం సింహాచలం దర్శనం చేసుకుని, 5న శ్రీశైల దర్శనం, అనంతరం దర్గా కు కూడా వెళతాను. అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు.రాష్ట్రంలో మరల పూర్వ వైభవం వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా ఆశీర్వచనం ఇవ్వమని కోరాను. నా శేష జీవితం ప్రజలకు అంకితం. ఈ నాలుగు రోజులు రాజకీయాలు మాట్లాడను. ఈ కలియుగంలో త్వరగా ప్రతీదీ మర్చిపోతాం.. ఇబ్బంది పెడితే మర్చిపోం. గచ్చిబౌలీలో జరిగిన ఐటీ ఉద్యోగుల సమీకరణకు ఏకగ్రీవంగా అందరూ వచ్చారు. నా బాగు కోరి అందరూ అనునిత్యం ప్రార్ధించారు, కొంతమంది ప్రాణ త్యాగాలు చేసారు. శుక్రవారం నాడు కలియుగంలో ధర్మాన్ని పరిరక్షించడానికి వచ్చిన వెంకటేశ్వర స్వామిని ధర్మాన్ని కాపాడటానికి దర్శనం చేసుకున్నా. ఇవాళ శక్తి స్వరూపిణి దుర్గమ్మ దర్శనం చేసుకుని దుష్టుల్ని శిక్షించమని కోరాను. నా కష్టంలో భారతీయులంతా స్పందించారు. విదేశాల్లో సైతం నాకోసం ప్రార్ధనలు చేసారని అన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి రోజా

**తిరుమల** తిరుమల శ్రీవారిని మంత్రి రోజా దర్శించుకున్నారు ఉదయం తిరుమల వెళ్ళిన ఆమె ఇవాళ స్వామివారికి జరిగే నైవేద్యం విరామ సమయంలో ఆలయంలోకి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు రంగనాయకుల మండపంలో మంత్రికి టిటిడి అధికారులు ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం తో పాటు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఆలయం వెలుపులకు వచ్చిన మంత్రి... చుట్టూ అంత మంది సెక్యూరిటీ ఉన్నా... ఇవాళ వర్షంలో తడుస్తూ గొడుగు తన చేత్తో తానే పట్టుకుని వెళ్లారు.

# బెనర్జీ హత్యాయత్నం కేసులో నిందితులు



**ప్రొద్దుటూరు** సెప్టెంబర్ నెలలో నందం సుబ్బయ్య హత్య కేసులో నిందితుడైన బెనర్జీ పై జరిగిన హత్యాయత్నం కేసులో ప్రధాన ముద్దాయిలైన భరత్ కుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలను శనివారం ఉదయం మూడవ పట్టణ ఇన్స్పెక్టర్, సిబ్బంది అరెస్టు చేసినట్లు ఇన్చార్జి డిఎస్పి నాగరాజు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. తరచుగా ఇరు పార్టీల నాయకులు పాత్రికేయుల సమావేశాలు ఏర్పాటు చేసి సమావేశాలలో మాటలు తారాస్థాయికి చేరటం వలన, బెనర్జీ పలుమార్లు ముద్దాయిలను బెదిరించినట్లు, పథకం ప్రకారం సాధికార సామాజిక బస్సుయాత్ర ను అదును చేసుకుని ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధీ రోడ్డుపై బెనర్జీని ముద్దాయిలైన రామ్మోహన్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డిలు అతని బైకును ఢీ కొట్టి, అందుబాటులో ఉన్న కొడవలితో దాడి హత్యా ప్రయత్నం చేసి ఆపై బైకుపై పరారయ్యారని వెల్లడించారు. శనివారం ఉదయం వీరి అరెస్టును ధ్రువీకరించిన డిఎస్పి, భరత్ కుమార్ రెడ్డి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు రెండు సిమ్ కార్డులు, రామ్మోహన్ రెడ్డి వద్ద నుండి ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు నిందితులు సెల్ఫోన్లు సిమ్ కార్డులు కొనుగోలు చేసినట్లు తెలియజేశారు. రాయచోటికి చెందిన సిద్ధారెడ్డి అనే వ్యక్తి అలాగే మరికొందరు ముద్దాయిలకు సహకరించి వారికి వాహనాలు, ఆర్థిక సాయం చేసినట్లు తమ విచారణలో తేలిందని, త్వరలో వారిని కూడా విచారించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ అలాగే సిబ్బందిని డిఎస్పీ నాగరాజు అభినందించారు. అలాగే ముద్దాయిలను రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# టిటిడి నిర్ణయాలను తప్పుబట్టిన బిజెపి లక్ష్మణ్

**తిరుమల** 600 సంవత్సరాల చరిత్ర గల తిరుమల పార్వేట మండపం జీర్ణోధరణ పురావస్తు శాఖ అనుమతితో జరిగిందా లేదా అనేదానిపై విచారణ జరగాలని తెలంగాణ బిజేపీ నేత కె.లక్ష్మణ్ కోరారు..శ్రీవారి దర్శనార్థం తిరుమల వచ్చిన ఆయన ఇవాళ వీఐపీ ప్రారంభ విరామ సమయంలో స్వామివారిని దర్శించుకొని మ్రొక్కులు చెల్లించారు... అనంతరం ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రాచీన కట్టడాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, భావితరాలకు మన పురాతన సంప్రదాయలను తెలియపరచాల్సిన అవసరం టీటీడీ పై ఉందన్నారు...శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలు ధార్మిక కార్యక్రమాలకు, దేవాలయాలు నిర్మణాలకే ఖర్చు చేయాలని సూచించారు..ప్రభుత్వ నిర్వహించే మౌలిక సదుపాయాలకు ఖర్చు చేయరాదన్నారు...టీటీడీ బడ్జెట్ లో యేటా 1% నిధులు తిరుపతి నగరాభివృద్ధికి కేటాయించాలన్న నిర్ణయం వెనక్కు తీసుకోవడం సంతోషకరమని, భవిష్యత్తులో ఈ విధమైన ధార్మికేతర కార్యక్రమాలకు నిధులు కేటాయించే నిర్ణయాలను టీటీడీ బోర్డు తీసుకోకూడదని లక్ష్మణ్ కోరారు.

# ఈ నెల 6 న నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులపై వీడియో కాన్ఫరెన్స్

**విజయవాడ** కృష్ణా జలాల పంపకం వివాద పరిష్కారం మరియు నాగార్జున సాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ,కృష్ణానది నీటి యాజమాన్య బోర్డు ద్వారా నిర్వహణ అంశాలపై ఈనెల 6వ తేదీన కేంద్ర జలశక్తి శాఖ ఎపి,తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జల వనరుల శాఖ అధికారు లతో కేంద్ర జలశక్తి శాఖ వీడియో సమావేశం నిర్వహించనుంది.
ఈ అంశాలపై శనివారం ఢిల్లీ నుండి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణా సిఎస్ శాంతి కుమారి ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని కోరారని కావున ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6వ తేదీన వీడియో సమావేశం నిర్వహింస్తామని అన్నారు. అన్ని అంశాలను కూలంకుషంగా చర్చించి ఈసమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని కార్యదర్శి ముఖర్జీ సూచించారు.

# సీఆర్‌పీఎఫ్ బలగాల ఆధీనంలోకి నాగార్జున సాగర్ ప్రాజెక్టు

**నాగార్జున సాగర్ :** నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దురాక్రమించిన నేపథ్యంలో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన విషయం తెలిసిందే. ప్రాజెక్టు 13 గేటు వరకు తమదేనంటూ ఏపీ పోలీసులు బారికేడ్లు, ముళ్ల కంచెలు వేశాయి. దీంతో తెలంగాణ పోలీసులు కూడా ప్రాజెక్టు పరిసరాల్లో భారీగా మోహరించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతను కృష్ణా బోర్డు, కేంద్ర బలగాలకు అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదకు ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. దీంతో సీఆర్‌పీఎఫ్ బలగాలు డ్యామ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయి. ఉదయం 5 గంటల నుంచే ఒక్కో పాయింటును స్వాధీనం చేసుకుంటున్నాయి. కాగా, సాగర్ డ్యామ్ నుంచి కుడి కాలువకు నీటి విడుదల కొనసాగుతూనే ఉన్నది. ప్రస్తుతం 5 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది.కాగా, సాగర్ వివాదం నేపథ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కార్యాలయంలో కీలక సమాశం జరుగుతున్నది. రెండు రాష్ట్రాల అధికారులతో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి సమావేశమయ్యారు. కేంద్ర జలసంఘం, కేఆర్ఎంబీ అధికారులు నేరుగా హాజరుకాగా, ఇరు రాష్ట్రాల కార్యదర్శులు, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సాగర్, శ్రీశైలం డ్యాం, రిజర్వాయర్ల నిర్వహణ బాధ్యలు, వాటి పరిధిలో ఉన్న అనుబంధ ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు బదిలీచేసే అశంపై చర్చిస్తున్నట్లు సమాచారం.

# బడి బాటన విద్యార్థులు



**డోన్** బడి మానేసి బయట తిరుగుతూ ఉన్న విద్యార్థులను జడ్పీ హై స్కూల్ లో సి ఆర్ పి వెంకటేశ్వరమ్మ చేర్పించారు, స్థానిక కొత్త పేట జడ్పీ హైస్కూల్ శనివారం ఉదయం బడి మానేసి డోన్ మండలం ఉడుములపాడు గ్రామం లో తిరుగుతూ ఉన్న వల్ల పాండు అనే అబ్బాయి, డోన్ పట్టణంలో నవీన్, చరణ్ బడి మానేసిన విద్యార్థులను కొత్తపేట జడ్పీ హై స్కూల్ లో చేర్పించారు, ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి హెడమాస్టర్ మాణిక్యం శెట్టి, సి ఆర్ పి వెంకటేశ్వరమ్మ, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# స్కూలు గేటుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**కడప** కడపజిల్లాలో పాఠశాల గేటుకు ఉరేసుకుని వ్యక్తి మృతి చెందాడు. అట్లూరు మండలం కోనరాజుపల్లె పాఠశాల గేటుకు ఉరేసుకుని గంపల చిన్న ఎల్లయ్య (37) మృతి చెందాడు. ఎల్లయ్య మృతి పై స్థానికులు, కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎల్లయ్య మృతికి ఆర్థిక కారణాలని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# కౌంటింగ్ కేంద్రాలలో 144 సెక్షన్

**రాచకొండ** తెలంగాణ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా రేపు ఎల్బీనగర్ నియోజకవర్గం కి సంబంధించి ఎల్బీనగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మరియు ఈవీఎం, వివి ప్యాడ్స్ లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూం లని రాచకొండ సిపి చౌహా పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నాం. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని అన్నారు.రాచకొండ పోలీస్ పరిధిలో నాలుగు పోలింగ్ కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయి భువనగిరి లో ఆరోరా ఇంజనీరింగ్ కాలేజ్, ఎల్బీనగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో మేడ్చల్, ఉప్పల్ కూకట్పల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను హోలీ మేరీ ఇంజనీరింగ్ కాలేజీలో, మహేశ్వరం , ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ నియోజకవర్గం కేంద్రాలు సివిఆర్ కాలేజీలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాచకొండ సిపి జాయింట్ సీపీ భద్రత పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. మీడియా పాయింట్స్ సెంటర్లో మినిట్స్ టు మినిట్స్ ప్రతిదీ లైవ్ స్క్రీన్ లో అప్డేట్ ఇవ్వడం జరుగుతున్నది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ర్యాలీలకు బాణ సంచాలకు అనుమతి లేదు ఆఫ్ కిలోమీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

# ప్రత్యేక సంక్షిప్త ఓటర్ సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోండి

## - కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం జరుగుతున్న ప్రత్యేక సంక్షిప్త ఓటర్ సవరణ కార్యక్రమం 2024 లో భాగంగా 23వ డివిజన్లో ఉన్న బిషప్ హాజరయ్యారు. స్కూల్లో గల 190 నుండి 197 పోలింగ్ కేంద్రాలు, రైల్వే ఫంక్షన్ హాల్లో గల 155 పోలింగ్ కేంద్రాలను పర్యటించి ఓటర్ల సవరణ కార్యక్రమం సక్రమంగా జరుగుతుందా లేదా అని పరిశీలించారు. 80 సెంట్రల్ నియోజకవర్గం ఎలక్షన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా నిర్వహిస్తున్న విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ కార్యక్రమం 2024, శనివారం మరియు ఆదివారం జరుగుతున్న సందర్భనీగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న బిఎల్వోలు, బిఎల్ఎల పనితీరును పరిశీలించారు. ఓటర్ల లిస్టులు, మ్యాపులు బిఎల్వోలు తమ దగ్గర ఉంచుకొని సవరణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని బిఎల్వోలకు ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల 80 సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 1 నుండి 257 పోలింగ్ స్టేషన్లలో జరుగుతున్న ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ కార్యక్రమం 2024ను ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని, ఈ రెండు రోజులు బూత్ లెవెల్ అధికారి ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని, స్థానిక ప్రజలు సంబంధిత పోలింగ్ స్టేషన్కు వెళ్లి ఓటర్ జాబితాను పరిశీలించుకోవాల్సిందిగా కోరారు. కొత్త ఓటర్గా నమోదు చేసుకోవాలన్న, ఓటర్ జాబితాలో తప్పులు, మరణించిన, వేరే ప్రదేశమునకు మారిపోయిన, సంబంధిత ఫారంను పూర్తిచేసి బూత్ లెవెల్ అధికారికి ఇవ్వవలసిందిగా తెలిపారు.

# ఛత్తీస్గఢ్‌లో పంజా విసిరిన నక్సలైట్లు

## - మావోయిస్టులు అమర్చిన బాంబు పేని సిఆర్పిఎఫ్ జవాన్లకు గాయాలు

**దంతేవాడ** ఛత్తీస్గఢ్ లోని దంతేవాడలో శనివారం ఉదయం మావోయిస్టులు ఐఈడీ బాంబును పోలీసులే లక్ష్యంగా పేల్చారు. ఘటనలో ఇద్దరు సిఆర్పిఎఫ్ జవాన్లకు, మరోక వ్యక్తికి గాయాలయ్యాయి. గత ఏడాది ప్రాణాలు కోల్పోయిన 54 మంది నక్సలైట్ల జ్ఞాపకార్థం శనివారం నుంచి డిసెంబర్ 8 వరకు పీఎల్జీఏ వారోత్సవాలు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టులు కరపత్రాలను విడుదల చేశారు. కొన్ని చోట్ల పోస్టర్లను అంటించారు. అప్రమత్తమైన జవాన్లు శనివారం ఉదయం పీఎల్జీఏ వారోత్సవాలకు సంబంధిచిన పోస్టర్లను ఆ ప్రాంతం నుండి తొలగించే సమయంలో జవాన్లు టార్గెట్ గా ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ పేలుడులో సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్కు చెందిన ఇద్దరు జవాన్లకు, అలానే ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా గాయపడిన సీఆర్పీఎఫ్ జవాన్లను చికిత్స నిమిత్తం సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం..

# తీవ్ర వాయుయగుండంతో భారీ వర్ష సూచన

**విజయవాడ** నైరుతి బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండంగా వాయుగుండం బలపడింది. ఆదివారానికి తుఫానుగా మారే అవకాశం వుందని రాష్ట్ర విపత్తుల శాఖ వెల్లడించింది. అ తర్వాత దక్షిణకోస్తా తీరానికి సమాంతరంగా తుఫాన్ పయనించనుంది. మంగళవారం మధ్యాహ్నం నెల్లూరు - మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం వుంది. దీని ప్రభావంతో ఆదివారం నుండి మంగళవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి. మంగళవారం అక్కడక్కడ అతి తీవ్రభారీ వర్షాలు నమోదైయ్యే అవకాశం వుందని హెచ్చరించింది. ఆదివారం నుండి కోస్తా తీరం వెంబడి గంటకు 80 -100 కీమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయి. మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెళ్ళరాదు. రైతులు వ్యవసాయపనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

# ఇద్దరి గోడవలు.. నడిరోడ్డు మీద గోడ నిర్మాణం

**గుంటూరు** ఇద్దరి మధ్య గొడవలు గ్రామానికి పాకింది. ప్రత్యర్థులిద్దరి ఘర్షణ నేపథ్యంలో నడిరోడ్డుపై గోడను కట్టేశారు. నడిరోడ్డుపై గోడను కట్టిన ఘటన శావల్యాపురం మండలంలో చోటు చేసుకుంది. కారుమంచిలో కిలారు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ల మధ్య కొన్నేళ్లుగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. అందులోనూ వారి ఇల్లు ఎదురెదురుగా ఉన్నాయి. ఈ క్రమంలో మరోసారి గొడవ జరగడంతో సీసీ రోడ్డుకు అడ్డంగా గోడను నిర్మించారు. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఎంత విభేదాలు ఉంటే రహదారిపై గోడను నిర్మించాలా అని నివ్వెరపోతున్నారు.

# అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం

**నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో సెక్టార్ మీటింగ్ లో స్త్రీల పై హింస గృహహింస, వరకట్న వేధింపులు, లైగింక వేధింపులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మహిళలకి, బాలికలకీ, కొల్లాపూర్ సీడీపీఓ వెంకటరమణ పుట్టపాగా సునీత సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అర్షియా కౌన్సిలర్,అంగన్వాడి టీచర్లు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు,
ఈ సఖి కేంద్రం 24/7 పని చేస్తుంది. ఈ ఆఫీస్ ద్వారా కౌన్సెలింగ్, పోలీస్ సహాయం, న్యాయ సలహాలు, వైద్య సేవలు అవసరమున్న భాదితులకు 5 రోజుల తాత్కాలిక వసతి, మరియు బాధిత మహిళా వివరాలు గోప్యం గా ఉంచుతారు. జిల్లాలో హింసకిలోను అవుతున్న బాధిత మహిళలు ఉంటే ఈ టోల్ ఫ్రీ నెనీ. 181 సఖి ఆఫీస్ నెనీ. 99519 40181 సంప్రదించగలరు. ఆఫీస్ చిరునామా: వైభవ్ గార్డెన్త్ ప్రక్కన కొల్లాపూర్ క్రాస్ రోడ్ నాగర్ కర్నూల్.

# ఇంటిలిజెన్స్ అదుపులో నలుగురు మావోయిస్టులు

**మంచిర్యాల** ఇందారం గ్రామ సమీపంలోని ఒకరి ఇంటిలో ఉన్న నలుగురు మావోయిస్టులను ఎస్ఐబి నిఘా అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఆరునెలల నుంచి నలుగురు మావోయిస్టులు మంచిర్యాల జిల్లాలో సంచరిస్తున్నట్టుగా నిఘా వర్గాలు గుర్తించాయి. శనివారం ఇందారం ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఒక మాజీ మావోయిస్టు ఇంటిలో వారు ఉన్న విషయాన్ని తెలుసుకున్న నిఘా వర్గాలు ఆ ఇంటిని చుట్టిముట్టాయి. నలుగురి వద్ద ఆయుధాలు ఉన్నావా,లేదా అనే విషయం ఇంకా నిఘా వర్గాలకు స్పష్టం కాలేదు. స్థానిక పోలీస్ బలగాలు కూడా ఆ ఇంటికి చేరుకుంటున్నాయి. నలుగురు మావోయిస్టులు లొంగిపోని నేపథ్యంలో ఎదురుకాల్పులు జరగడానికి కుడా పోలీసులు సిద్ధపడ్డారు. పీఎల్జీయే జీ వారోత్సవాల నేపథ్యంలోనే మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోడానికే వచ్చినట్టు తెలుస్తోంది. స్థావరం పొందిన నలుగురు మావోయిస్టుల హోదా కూడా తెలియాల్సి ఉంది.

# ఓటర్ల జాబితాలో అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపి నాయకులు



**నంద్యాల:** ఓటర్ల జాబితాలో యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారని. బోగస్ ఓట్లు చేరుస్తూ అర్హుల ఓట్లు తొలగిస్తున్నారని నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ కి వినతిపత్రం అందజేశారు నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్. ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ఏవి సుబ్బారెడ్డి. ధర్మవరం సుబ్బారెడ్డి.భూమా అఖిల ప్రియ.న్యాయవాది తులసి రెడ్డి వాహిద్ హుస్సేన్. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ, వైసీపీ ఓటమి భయంతో బరితెగించి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లతోపాటు, అర్హుల ఓట్లు కూడా తొలగిస్తున్నారు. ప్రభుత్వ కుట్రలకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఫామ్.6 ఫామ్.7 ఫామ్.8తో సహా నకిలీ ఓట్ల తొలగింపుపై తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు లేవని అందుకే కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తక్షణం స్పందించకుంటే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ రికార్డు

**సికింద్రాబాద్** సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు నమోదు చేసింది. నవంబర్ 2023లో ప్రయాణీకుల రవాణా ద్వారా ఆర్జించిన ఆదాయం రూ. 469.40 కోట్లు మరియు 11.573 మిలియన్ టన్నుల సరుకు రవాణా గత ఆర్థిక సంవత్సరం నవంబర్ నెలతో పోలిస్తే ఇదే అత్యధికం.దక్షిణ మధ్య రైల్వే 2023లో ప్రయాణీకులు మరియు సరుకు రవాణా విభాగాల్లో గత ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా నవంబర్ నెలలో పోలిస్తే ఇదే అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. నవంబర్ 2023లో జోన్ ప్రయాణీకుల ఆదాయాన్ని రూ. 469.40 కోట్లుగా నమోదు చేసింది. అదేవిధంగా, జోన్ 11.573 మిలియన్ టన్నుల సరుకు రవాణా మరియు రూ. 1131.13 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని నవంబర్, 2023లో సాధించింది, ఇది ఏ ఆర్థిక సంవత్సరంలో నవంబర్ నెలతో పోలిస్తే ఈ నెలలో అత్యధిక పనితీరు కనబర్చింది.జోన్ నిరంతరం ప్రయాణీకుల రవాణాను పర్యవేక్షిస్తుంది, తద్వారా సాధ్యమయ్యే చోట ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడానికి మరియు నడపడానికి. దక్షిణ మధ్య రైల్వే 64 ప్రత్యేక రైళ్లను (342 ట్రిప్పులు) నిర్వహించింది. వీటిలో నవంబర్, 2023లో ఈ రైళ్ల ద్వారా 3.39 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. అదనంగా, జోన్ అవకాశం మరియు డిమాండ్ ఉన్న చోట అదనపు కోచ్లతో రైళ్లను నిరంతరంగా పెంచుతోంది. ప్రయాణీకుల ఆదాయం పరంగా, జోన్ నవంబర్ 2023లో రూ. 469.40 కోట్ల ఆదాయాన్ని సాధించింది, ఇది గత సంవత్సరం (రూ. 436.46 కోట్లు) కంటే 7% ఎక్కువ.అదే సమయంలో, జోన్ కొత్త ట్రాఫిక్ స్ట్రీమ్లను మరియు కొత్త గమ్యస్థానాలను జోడించడం ద్వారా తన సరుకు రవాణా వ్యవస్థ ను విస్తృతం చేయడానికి ప్రాముఖ్యతనిస్తోంది. అదే సమయంలో ఇప్పటికే ఉన్న రద్దీని బలోపేతం చేస్తుంది. ఈ దిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా నవంబర్ నెలలో 11.573 ఎం.టి ల సరుకులను రవాణా చేయడం ద్వారా జోన్ అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. ఇదే కాలంలో (10.479 ఎం.టి లు) గత సంవత్సరం సరుకు రవాణా లోడింగ్ కంటే ఇది 10% ఎక్కువ. బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఆహార ధాన్యాలు, ఎరువులు మొదలైన అన్ని వస్తువులలో సరుకు రవాణాలో మెరుగుదల స్పష్టంగా నమోదైంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అద్భుతమైన ఆదాయాన్ని సాధించినందుకు గాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ అధికారులు మరియు సిబ్బంది, ఆపరేటింగ్, కమర్షియల్ టీమ్ను అభినందించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి అత్యుత్తమ పనితీరును సాధించేందుకు అన్ని డివిజన్లు, ప్రధాన కార్యాలయాల సిబ్బంది, అధికారులు ఒకే విధమైన పంథాను కొనసాగించాలని సూచించారు.

## కుటుంబ సభ్యులు చెంతకు చేరిన యువతి

**అదోని** ఆదోని మండలం ఆరెకల్ గ్రామం సమీపంలో గత రెండు రోజుల క్రితం గుర్తుతెలియని యువతి గ్రామ శివార్లో పడి ఉండడం స్థానికులు గుర్తించారు. 108 అంబులెన్స్ ద్వారా ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు.. యువతిని విచారించగా... తన కుటుంబ సభ్యుల సెల్ ఫోన్ నెంబర్ ద్వారా వారికి సమాచారం ఇవ్వడం జరిగింది.. వైజాగ్ నుంచి కుటుంబ సభ్యులు శనివారం ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వచ్చి యువతి భారతిని తీసుకెళ్లడం జరిగింది.. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. వైజాగ్ కు చెందిన భారతి హైదరాబాదులోని నారాయణ కాలేజీలో ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేసేదని.. గత కొంతకాలంగా మెంటల్ డిప్రెషన్లో వెళ్లి.. ఇలా అయిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు

## వాయు కాలుష్యం అధికంగా ఉన్న జిల్లా వికారాబాద్

**– 'జాతీయ కాలుష్య నివారణ దినోత్సవ' సందర్భంగా**

**– సామాజిక కార్యకర్త సాయి చౌదరి తాడికొండ**

భూమిపై గల భౌతిక వ్యవస్థలతో పాటు కోట్లాది జీవరాశుల మనుగడకు నష్టం వాటిల్లే విధముగా కలుషితాలను పర్యావరణంలోకి విడుదల చేయడాని కాలుష్యం అని అంటారు. కాలుష్యం అనేది చాలా రకాలుగా ఉంటుంది. నీటి కాలుష్యం, నేల కాలుష్యం, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ... ఇవి అనాదిగా మానవుడు ఎదుర్కొంటున్న పర్యావరణ కాలుష్యం లోని రకాలు. అయితే శాస్త్ర, సాంకేతిక రంగాలలో మానవుడు సాధించిన విశేష ప్రగతి కారణంగా అనేక కొత్త రకాలైన కాలుష్యాలు వచ్చాయి. రేడియో ధార్మిక కాలుష్యం, ఉష్ణకాలుష్యం. ఇలా కాంతి కాలుష్యం లాంటివి ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. గత కొన్ని కొన్నేళ్లులో గణనీయంగా పెరిగిన కాలుష్య ప్రభావం జీవరాసుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుస్తుందని తెలిపారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. నేడు 'జాతీయ కాలుష్య నివారణ దినోత్సవ' సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి తాడికొండ అందిస్తున్న ప్రత్యేక కథనం.వివిధ రకాల కాలుష్యాలు – వాటి గల కారకాలు :1. వాయు కాలుష్యం: వాతావరణం లోకి రసాయనాలు, పరిమాణవులను విడుదల చేయటం వల్ల ఈ తరహా కాలుష్యం ఏర్పడుతుంది ఇటీవల కాలంలో కర్మాగారాల వల్ల వాయు కాలుష్యం గా పెరిగింది. 2. నీటి కాలుష్యం: వ్యర్థ పదార్థాలను, కలుషితాలను, మురుగు నీటి వ్యవస్థల ద్వారా నదులు, చెరువుల్లోకి పంపటం మూలంగా జల కాలుష్యం ఏర్పడుతుంది. 3. నేల కాలుష్యం: హైడ్రో కార్బన్లు, ఖనిజాలు, కలుపు నివారణ మందులు, క్రిమిసంహారకాలు తదితర రసాయన పదార్థాల వల్ల భూమి కాలుష్యం తలెత్తుతుంది. 4. రేడియోధార్మిక కాలుష్యం: అణ్వస్త్రాల తయారీ పరిశోధనలు తదితర చర్యల వల్ల ఇటీవల కాలంలో రేడియోధార్మిక కాలుష్యం చాలా ఎక్కువ అయింది. 5. వాహనాలు, పరిశ్రమలు తదితర కారణాల వల్ల వెలువడే అధిక పౌనపుణ్యం గల ధ్వని తరంగాలతో ధ్వని కాలుష్యం తలెత్తుతుంది.కాలుష్య కారకాలు: కాలుష్య కారకం అంటే గాలి, నీరు, మట్టిని కలుషితం చేసే ఒక వ్యర్థ పదార్థం. కాలుష్య కారకం యొక్క తీవ్రతను మూడు విషయాలు నిర్దేశిస్తాయి. అవి రసాయనిక స్వభావము, గాఢత, మొండితనం.కాలుష్యంలో వికారాబాద్ జిల్లా : కాలుష్యంలో వికారాబాద్ జిల్లా ప్రపంచంలోనే పేరుగాంచింది. జిల్లా పరిధిలోని తాండూరు పట్టణం దేశ రాజధాని ఢిల్లీని పక్కన పెట్టి మొదటి స్థానాన్ని ఆక్రమించిందంటే ఈ ప్రాంతంలో కాలుష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం తాండూరులో ప్రతి క్యూబిక్ మీటర్ గాలిలో 622 మిల్లీగ్రాములు కాలుష్యం ఉన్నట్లుగా తేలింది . జాతీయ వాయు ప్రమాణాల సూచిక ప్రకారం సాధారణంగా 100 మిల్లీగ్రాములు కాలుష్యం ఉంటే ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఉండదు. అంతకంటే ఎక్కువ ఉంటే మాత్రం ప్రజల ఆరోగ్యానికి తీరని నష్టం వాటిల్లుతుంది. కానీ తాండూరులో దానికి 6 రెట్లు ఎక్కువ పరిమాణంలో కాలుష్యం ఉంది. ఈ పట్టణ పరిసరాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో సుమారు 1000 కి పైగా పాలిషింగ్ యూనిట్లు, ఐదు సిమెంట్ కర్మాగారాలు, నాపరాయి క్వారీలు, శుద్ధ గనులు, లాటరైట్ గనులు ఉండటం వల్ల పర్యావరణం విషతుల్యంగా మారింది. ఈ కారణం వల్ల 2016లో అత్యంత జనసాంద్రత గల కలిగిన దేశ రాజధాని ఢిల్లీ కన్నా తాండూరులో కాలుష్యం ఎక్కువగా నమోదయింది. అయితే అంతకు రెండింతల కాలుష్యం తాండూరులో నమోదు కావడం ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది.

అయితే ఇక్కడ కాలుష్యం నియంత్రణ చర్యలకు తీసుకున్న చర్యలు మాత్రం అంతంత మాత్రం గానే కనబడుతున్నాయి.తాండూరులో కాలుష్యంపై ఎన్జీటీలో ఫిర్యాదు: తాండూర్ లో వాయు కాలుష్యం పై పట్టణానికి చెందిన ఉద్యమకారుడు రాజగోపాల్ గతంలోనే జాతీయ హరిత ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తూ పిల్ కూడా దాఖలు చేశారు. ఐపీసీ సెక్షన్లు 268, 269, 270,,278 511 ప్రకారం ఆయన కోర్టులో వాజ్యము దాఖలు చేశారు. దీన్నిబట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అసంపూర్తి రోడ్డు పనులతో విపరీతంగా పెరిగిన వాయు కాలుష్యం: వికారాబాద్ జిల్లాలో కాంట్రాక్టర్ రోడ్డు ను తవ్వి కంకర, మట్టి వేసి వదిలి వేయడంతో వాహనాల రాకపోకల సమయంలో విపరీతంగా దుమ్ములేస్తూ ఈ ప్రాంతమంతా విపరీతమైన వాలు వాయు కాలుష్యం నెలకొంది. దీంతో ఈ రూట్లో బస్సులు, ఇతర వాహనాల్లో ప్రయాణం చేసేవారు దుమ్ము, ధూళితో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో పాలవుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని వీటితోపాటు చాలా గ్రామాలకు కొత్తగా వేసిన రోడ్లు సకాలంలో పూర్తి కాకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు వాయు కాలుష్యంతో రోగాల పాలవుతున్నారని ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి తాడికొండ తెలిపారు.

## అసభ్యంగా తిడుతున్నాడని

# చితకబాదింది

**అనంతపురం** సోమందేపల్లి రొద్దం మరియు పెనుగొండలో పౌరసరఫరాల షాపులను పరిశీలించే సివిల్ సప్లయర్స్ డిప్యూటీ తాసిల్దార్ గా ప్రభావతమ్మ పనిచేస్తున్నారు. పెనుగొండలో స్టాక్ పాయింట్ లో మహేష్ అనే అధికారి కింద ప్రైవేటు వ్యక్తిగా పనిచేస్తున్న శివ తనను డీలర్ల వద్ద అసభ్యంగా దూషిస్తున్నాడని స్టాక్ పాయింట్ వద్దకు వెళ్లి చేయి చేసుకుంది.

ఈ తంతంగమంతా సీసీ కెమెరాలు రికార్డు అయ్యింది. ఈ విషయమే ప్రభావతిని ఫోన్లో సంప్రదించగా శివాపై భౌతిక దాడికి పాల్పడింది వాస్తవమేనని తను అసభ్యంగా మాట్లాడటం వల్ల కోపం తట్టుకోలేక చేయి చేసుకున్నానని తెలియజేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతుంది.

# కౌంటింగ్‌కు అన్ని రెడీ

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గ రుద్రారం గీతం యూనివర్సిటీ ప్రాంగణంలో సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ఐదు నియోజకవర్గాల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్ల పూర్తి అయ్యాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానుంది. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీటీవీ సీఆర్పీఫ్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు.
పటాన్చెరు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కు 14 టేబుల్ నుంచి 18కి పెంచిన ఎన్నికల అధికారులు 23 రౌండ్లలో లెక్కింపు కొనసాగుతుందని మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందని అధికారులు చెప్పారు.

## కంచరపాలెంలో రివా డిజిటల్ ప్రెస్ లాబ్ ప్రారంభం



**కంచరపాలెం :** ప్రభుత్వాలపై ఆధారపడకుండా ఎంతోమందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కోట్లాది రూపాయలతో విశాఖ కంచరపాలెంలో అత్యంత ఆధునిక "రీవా ట్రూ ఆర్జిబి కలర్స్ డిజిటల్ ప్రెస్" నెలకొల్పడం ఎంతో అభినందనీయమని సింహాచలందేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ లు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం కంచరపాలెంలో నూతనంగా నెలకొల్పినరివా ట్రూ ఆర్.జి.బి కలర్స్ డిజిటల్ ప్రెస్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్స్, డిజైనర్లకు, ప్రజానీకానికి ఉపయుక్తంగా ఉండే విధంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నెలకొల్పిన ఆల్బమ్ డిజిటల్ ప్రెస్ సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.?

# ఆటల ఆంధ్రప్రదేశ్.. తగ్గేదేలే

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా గొప్ప ఆలోచనతో మన యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమమే "ఆడుదాం ఆంధ్రా" అని రాష్ట్ర యువజనాభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి రోజా అభివర్ణించారు. శుక్రవారం విజయవాడ బందర్ రోడ్డులోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, క్రీడాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, వైఎస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ధ్యాన్ చంద్రతో కలిసి "ఆడుదాం ఆంధ్రా"కు సంబంధించిన కిట్ ను, వీడియోను, కార్యక్రమ వివరాలను తెలిపే బ్రోచర్ ను మంత్రి ఆర్.కే. రోజా విడుదల చేశారు. అనంతరం మంత్రి రోజా "కదిలి ముందుకురా ఆడుదాం ఆంధ్రా" అనే పాట పల్లవిని మీడియా సమావేశంలో స్వయంగా పాడారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా ఇది మన అందరి ఆట.. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఆటల ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు యువత వెన్నంటి ఉంటుందని కోరుకుంటున్నామన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ మరియు ఖోఖో వంటి ఎంపిక చేసిన 5 క్రీడాంశాల్లో గ్రామ/వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో 15 డిసెంబర్, 2023 నుండి 3 ఫిబ్రవరి, 2024 వరకు ఈ క్రీడా సంబరాలు కొనసాగుతాయన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసి, వారికి బంగారు భవిష్యత్ ను ఇచ్చేందుకు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అన్ని స్థాయిల్లో కలిపి 50 రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో దాదాపు 3 లక్షల మ్యాచ్ లు నిర్వహించనుండటం గర్వంగా ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకు కార్యరూపం దాల్చే అవకాశం పొందడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఆడుదాం ఆంధ్రా పోటీల్లో గ్రామస్థాయిలో గెలుపొందిన జట్టు మండలం స్థాయికి, మండల స్థాయిలో గెలుపొందిన జట్టు నియోజకవర్గ స్థాయికి, నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన జట్టు జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్టు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని మంత్రి రోజా వివరించారు. అన్ని స్థాయిల్లోనూ ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ఎంపిక చేసి వారి లక్ష్య సాధనకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. 27 నవంబర్ 2023న ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా వెబ్ సైట్ లో కేవలం 72 గంటల్లోనే 5 లక్షల మంది రిజిస్టర్ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆడుదాం ఆంధ్రాలో దాదాపు కోటి మంది రిజిస్టర్ చేసుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. ఆడుదాం ఆంధ్రాలో రిజిస్టర్ చేసుకోవాలనుకునే వారు ష్టబిబిజాబః//జీజీటబీటజీఎజీనిటష్ట్రతీజీ.జీజూ.ణీల.తిని/శ్రీనీణతిని లేదా 1902 కు కాల్ చేయడం ద్వారా లేదా సమీప గ్రామ సచివాలయాలను సంప్రదిస్తే సంబంధిత అధికారులు రిజిస్టర్ చేసేందుకు సహాయపడుతారన్నారు. 15 సంవత్సరాల వయస్సు పై బడిన వయస్సుగల వారు రిజిస్టర్ చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం అభినందనీయమని మంత్రి రోజా అన్నారు. ఆడుదాం ఆంధ్రా మీ ఆరోగ్యం కోసం, మీ భవిష్యత్ కోసం, మీలోని ప్రతిభకు పట్టం కట్టడం కోసం, మీలో క్రీడాస్ఫూర్తిని పెంచడం కోసం రూపొందించిందన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్రాలో కూడా ఆడ పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని గట్టి పోటీ ఇస్తారని భావిస్తున్నామన్నారు. ఆడపిల్లలు అంటే ఆడ పులులు, బాగా ఆడే పిల్లలు అనేలా పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నామన్నారు. క్రీడల పట్ల ఆసక్తి, అభిమానం ఉన్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే ఇది చెల్లుతుందన్నారు. సంక్షేమం, ఉపాధి, పర్యాటకం, సాంస్కృతికం ఇలా అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తూ ముఖ్యమంత్రి విజయవంతంగా ముందుకెళ్తున్నారన్నారు. దాదాపు 100 కోట్లకు పైగా బడ్జెట్ తో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రాకు సంబంధించిన 5 క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు, పతకాలతో పాటు రూ. 12 కోట్ల విలువగల నగదు బహుమతులను అందిస్తామన్నారు. ఆడ, మగ, క్రీడల మీద ఆసక్తి ఉన్న ఎవరైనా కూడా ఆడుదాం ఆంధ్రాలో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. ఆనందం, ఆరోగ్యంతో పాటు నచ్చిన ఆటల్లో రాణించేందుకు యువతకు ఇదొక సదవకాశమన్నారు. ప్రతిభ ఉన్నవాళ్లకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు ఆడుదాం ఆంధ్రా మంచి వేదికగా దోహదపడుతుందని మంత్రి రోజా పేర్కొన్నారు. 3 ఫిబ్రవరి, 2024న విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి సంబరాలతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి .వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర యువత కోసం తీసుకొచ్చిన అతి పెద్ద క్రీడా సంబరమైన ఆడుదాం ఆంధ్రాని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మంత్రి రోజా కోరారు.

## అవుకు పట్టణంలో 1 కోటి 20 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

**బనగానపల్లె :** అవుకు పట్టణంలో 1 కోటి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి , చల్లా విగ్నేశ్వర్ రెడ్డి ,కాటసాని ఓబుల్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. బలిజ సంఘం అధ్యక్షుడు కునుకుంట్ల రామన్న ఆధ్వర్యంలో గజమాలలతో పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ పార్టీ నాయకులు చల్లా విఘ్నేశ్వర రెడ్డి,కాటసాని ఓబుల్ రెడ్డి,దుగ్గిరాల రవీంద్రా రెడ్డి,వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు నీరు కట్టు కిట్టన్న, మండల అధ్యక్షుడు కంపిలి నారాయణ, ఉపాధ్యక్షుడు జానపాటి మెడికల్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ వేటూరి రమణ, మండల సెక్రెటరీ చిరుతమాను వేణుగోపాల్, ట్రెజరర్ జక్కా మధు, సలహాదారులు శనగల వెంకటేశ్వర్లు, కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి వెంకటేశ్వర్లు ,కాపు సంక్షేమ సంఘం నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు, కాపు సంక్షేమ సంఘం యువజన జనరల్ సెక్రటరీ కునుకుంట్ల హరి, గౌరవ సలహాదారులు శివన్న, బశెట్టి శ్రీ, గంగ్రాయుడు, దొర్నిపాడు గోపాల్, ఎల్లాల శ్రీనివాసులు, పల్లె వెంకటేశ్వర్లు, రామచంద్రుడు, సుబ్బారాయుడు, వైయస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఫేవర్ హాస్పిటల్ అర్ఎంఓ



**హైదరాబాద్ :** జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం " ను పురస్కరించుకొని ఫేవర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఆసుపత్రి అర్ఎంఓ జయలక్ష్మి, సామాజిక కార్యకర్త జ్యోతిరెడ్డి తదితరుల తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ "జాతీయ అధ్యక్షులు రంగయ్య శాసం. పలువురు పర్యావరణ వాదులు పాలొన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా విశ్వ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థల భారీ ర్యాలీ




**వికారాబాద్ :** చికిత్స ద్వారా హెచ్ఐవి ని కొంతమేరకు నియంత్రించవచ్చని, ఎయిడ్స్ కు అవగాహనే సరైన మందు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు. నేడు వికారాబాద్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వికారాబాద్ జిల్లా శాఖ మరియు సత్య సాయి సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా విశ్వ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు ఏమాత్రం అధైర్య పడకుండా జీవితము సాగించవచ్చని, దీని నివారణకు పరిశోధనలు పురోగతి ఉన్నప్పటికిని నేటికీ సురక్షితమైన, శక్తివంతమైన టీకా అందుబాటులోనికి రాలేదని, అవగాహనే దీనికి సరైన మందు అని సాయి చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి సోకే మార్గాలు తెలుసుకుని జాగ్రత్త పడటం ద్వారా ప్రతి మనిషి తనను తాను కాపాడుకోవచ్చని, సురక్షితమైన లైంగిక సంపర్కము, కండోమ్ వాడకము ద్వారా దీనిని అడ్డుకోవచ్చని వికారాబాద్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమమునకు వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, విశ్వ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, బసవరాజ్, కళాశాల సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రావి మొక్క నాటిన భద్రత దళ సభ్యుడు



**నెక్కొండ** మండల కేంద్రంలోని అప్పల్ రావు పేట గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయం ఆవరణలో గుండ్రపల్లి గ్రామ నివాసి గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు స్థానిక గోపాలమిత్ర నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సరిహద్దు భద్రతా దళ దినోత్సవం సందర్భంగా అప్పల్ రావుపేట గ్రామనికి చెందిన ఆర్మీ జవాన్ కన్నెబోయిన కుమారస్వామి చేతుల మీదుగా "రావి మొక్క" నాటరు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సమ్మయ్య మాట్లాడుతూ మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దులో పహారా సైనికులు అందరికీ పాదాభివందనాలు తెలిపారు.అనంతరం ఆర్మీ జవాన్ కుమారు మాట్లాడుతూ వృత్తి గోపాల మిత్రగా పశువులను బాగోగులు చూడడం. ప్రవృత్తి వన ప్రేమికుడిగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ మొక్కలు నాటడం సంరక్షణ చేసి నీళ్లు పోసి మానవాళి జీవకోటి ప్రాణులకు కాలుష్యం నివారించడానికి చెట్లను పెంచడం దేశ సరిహద్దు రక్షణలో ఆర్మీ పోరాడుతుంటే చెట్లను పెంచి మానవాళి మనుగడకు మూలాధారమైన విధంగా సామాజిక సేవ మహా అద్భుతమని సమ్మయ్యని అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**– పీసీసీ ప్రతినిది నోగెలి చంద్రకళ**



**అరకులోయ** అరకులోయ నియోజకవర్గం ముంచంగిపుట్ మండలం లక్ష్మిపురం పంచాయతీలో గిడ్డంగి తునాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ముఖ్య అతిథిగా అరకులోయ నియోజకవర్గంలో పాల్గొన పీసీసీ ప్రతినిథి నోగిలి చంద్రకళ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలనిశ్రీ ప్రభుత్వని గద్దెదించడానికి కార్యకర్తలు సైనికుల పనిచేయాలని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు అధికారం వస్తేనే గిరిజనులకు న్యాయం జరుతుందని,అధికార,ప్రతిపక్ష పార్టీలు బోయ,వాల్మీకి,బెంతు ఒరియాలను గిరిజన కులలో కలపాలని అసెంబ్లీ తీర్మానం చేసి ,కేంద్రానికి పంపడం,ఇక్కడున్న ఆదివాసుల కు అన్యాయం చేయడమేనని . కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఆదికారం రాగానే రాష్ట్రానికి ప్రత్యేకహోదా, జి.యస్టి తగ్గింపు,గ్యాస్ బండ 500 తగ్గింపు,తదితర పథకాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంగి ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు,పాంగి అర్జున్ కార్యదర్శి, నీలకంఠం,గణేష్ కాంగ్రెస్ నాయకులు ,సింహాచల,ఉల్లి నీలవేణి మహిళ అధ్యక్షులు,ఆర్మబోయిన శాంతి ,మహిళ నాయకులు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాంగుల అఖిల్ ,మజ్జి మంగ్లన్న కొర్ర సునీల్ కుమార్ ఐ.యన్.టి.యు సి అధ్యక్షులు దుంబ్రిగుడ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ ఎవరి పక్షం

గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. అటు, బీజేపీ సైతం బీసీని సీఎం చేస్తామనే ప్రధాన అజెండాతో ప్రజల్లోకి వెళ్లింది. పెట్రోల్, డీజిల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తామంటూ చెప్పింది. ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరిస్తామనే నమ్మకంతో కమలం పార్టీ నేతలు ఉన్నారు.

### ఎగ్జిట్ పోల్స్ ఏం చెప్పాయంటే.?

నవంబర్ 30న తెలంగాణ ఎన్నికలు పూర్తైన వెంటనే విడుదలైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో పలు ప్రధాన సంస్థలు కాంగ్రెస్ దే అధికారం అంటూ తేల్చిచెప్పగా, మరికొన్ని సంస్థలు కాంగ్రెస్ ఎక్కువ సీట్లు సాధిస్తుందని అంచనా వేశాయి. తెలంగాణ ప్రజలు ఈసారి కచ్చితంగా అధికారం మార్పు కోరుకుంటున్నట్లు పేర్కొన్నాయి. ఈ ఫలితాలు కాంగ్రెస్ నేతల్లో జోష్ నింపగా, ఇవి 'ఎగ్జిట్ పోల్స్' అని 'ఎగ్జాక్ట్ పోల్స్' కాదని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. గతంలోనూ ఎగ్జిట్ పోల్స్ నిజం కాలేదని, ఓ సంస్థ మాత్రమే సరైన ఫలితాలు వెల్లడించినట్లు చెప్పారు. ఈసారి కూడా మూడోసారి సీఎంగా కేసీఆర్ ఎన్నికై హ్యాట్రిక్ కొడతారని ఆ పార్టీ నేతలు నొక్కి చెబుతున్నారు.

### హంగ్ వస్తే.?

తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లుండగా, సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో బీఆర్ఎస్ కు ప్రత్యేక అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి మజ్లిస్ ఏకపక్షంగా మద్దతు ప్రకటిస్తున్నందున 53 సీట్లు సాధించినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. అయితే, మజ్లిస్ మద్దతిచ్చినా సరిపోనంతగా బీఆర్ఎస్ కు సీట్లు వస్తే ఆ పార్టీ జాతీయ పార్టీలో ఒకదానిని ఎంచుకునే ఛాయిస్ ఉంది. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ ల్లో ఎవరు బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనేది అంతుచిక్కని ప్రశ్న. ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాకుంటే అతి పెద్ద సవాలేనని చెప్పాలి. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని స్థానాలు తగ్గితే, హస్తం పార్టీ ఏ పార్టీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు వెళ్తుందో.? అనేది ఆసక్తిగా మారింది. అసలు హంగ్ అనే పరిస్థితే వస్తే కాంగ్రెస్ పార్టీకే అసలు పరీక్షని చెప్పాలి. పదేళ్లుగా అధికారం దూరంగా ఉన్న పార్టీకి ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కష్టంగా మారుతుందని నేతలు భావిస్తున్నారు. పూర్తి మెజార్టీయే రావాలని ఆకాంక్షిస్తున్నారు.

### కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

మరోవైపు, ఎన్నికల కౌంటింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 119 నియోజకవర్గాల్లో 49 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 3న ఆదివారం ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో ప్రక్రియ ప్రారంభం కానుంది. అనంతరం 8:30 నుంచి ఈవీఎంల లెక్కింపు చేపట్టనున్నారు. ఉదయం 10 గంటల కల్లా తొలి ఫలితం వచ్చేస్తుందని అధికారులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో మూడంచెల భద్రతా వ్యవస్థ ఉండనుంది. లెక్కింపు కేంద్రాల్లో 1,766 లెక్కింపు టేబుళ్లు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఉంటాయి. ప్రతి టేబుల్‌పై ఓ మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్రంలో 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, వీరిలో 221 మంది మహిళలు, ఒకరు ట్రాన్స్ జెండర్ ఉన్నారు.

# ఈడీకి తమిళనాడు సర్కార్ షాక్

పేర్కొన్నారు.ప్రయాణ సమయంలో అక్రమ లావాదేవీలు తరచూ హైవేపై జరుగుతాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన మదురైకి వెళుతున్నప్పుడు డాక్టర్ సంతోష్‌ను కలిశాడని తేలింది. ఈ ప్రయాణంలో చర్చలు జరిగాయని, నవంబర్‌లో మొదటి విడత రూ.20 లక్షల లంచం నగదును తీసుకున్నాడని, మిగిలిన డబ్బును తన బూటులో వేయమని చెప్పారని పోలీసులు తెలిపారు.తమిళనాడు విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ లంచం డబ్బును రికవరీ చేయడానికి తివారీ కారును వెంబడించారు. డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ ప్రకారం ఓ కేసులో చట్టపరమైన చర్యల్ని ఆపడానికి 3 కోట్ల లంచం డిమాండ్ చేశారు. దీని కోసం అక్టోబర్ 29 న సదరు డాక్టరును సంప్రదించారు. అలాగే ప్రధాని కార్యాలయం నుంచి వస్తున్న సూచనల మేరకు పనిచేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ ను మధురై ఈడీ కార్యాలయానికి పిలిపించారు. అక్కడ ఈ లంచం డిమాండ్ చేశారు.ఆ తర్వాత ఇది రూ.51 లక్షలకు తగ్గింది. ఇందులో 40 లక్షలు తీసుకుంటూ దొరికిపోయాడు.

# కేసీఆర్‌కు షర్మిల స్పెషల్ గిఫ్ట్

తాము పోటీ చేస్తే కాంగ్రెస్ ను సులంభంగా ఓడించగలదని, కానీ తమ ఉద్దేశం కేసీఆర్ ను గద్దె దించడమేనని, అందుకే కాంగ్రెస్ కు మద్దతిచ్చినట్లు స్పష్టం చేశారు.

### ఎగ్జిట్ పోల్స్ నిజం కావాలి

తెలంగాణ ఎన్నికల ఫలితాలపై పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్ నిజం కావాలని షర్మిల ఆకాంక్షించారు. కేసీఆర్ కు పదేళ్లు అధికారం ఇచ్చినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. గత 2 ఎన్నికల్లో కేసీఆర్ 45 మంది ప్రజా ప్రతినిధులను కొన్నారని, ఈసారి ప్రజల తీర్పును బీఆర్ఎస్ నేతలు అంగీకరించాల్సిందేనని స్పష్టం చేశారు. రేపు మరో విమోచన దినోత్సవం కావాలని అన్నారు. తాను పార్టీని పెట్టిన మొదటి నుంచి కేసీఆర్ అవినీతి, నియంతృత్వ పాలనపై పోరాడానని గుర్తు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర వల్ల ఆ పార్టీకి తెలంగాణలో గ్రాఫ్ పెరిగిందని, కర్ణాటక ఎన్నికల్లో ఇది చూశామని చెప్పారు. తాము పోటీ చేసి ఉంటే సులభంగా గెలిచేవారమని, అయితే, బరిలో నిలిస్తే వ్యతిరేక ఓటు చీలి కేసీఆర్ గెలిచే అవకాశం ఉంటుందని, అందుకే ఎన్నికల బరిలో నుంచి తప్పుకొన్నట్లు స్పష్టం చేశారు. అన్నీ తెలిసే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతిచ్చామని, తనతో పోరాటం చేసిన వారు, తన పార్టీని వదిలి బీఆర్ఎస్ లో చేరడం బాధ కలిగించిందని విచారం వ్యక్తం చేశారు.

### బీజేపీపై విమర్శలు

కేసీఆర్ అవినీతిపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కనీసం చర్యలు తీసుకోలేదని, ఆ 2 పార్టీలు కలిసే ఉన్నాయని షర్మిల్ అన్నారు. లిక్కర్ స్కాం, కాళేశ్వరం ప్రాజెక్టుల అవినీతిపై చర్యలేవీ.? అంటూ ప్రశ్నించారు.కేసీఆర్ నైజం కొనడమే అని, 2014లో టీడీపీ నుంచి 12 మంది ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నుంచి 7, వైసీపీ నుంచి 3, బీఎస్పీ నుంచి 2, సీపీఐ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలను కొన్నారని ఆరోపించారు. 2018లో కాంగ్రెస్ నుంచి 12 మంది ఎమ్మెల్యేలు, టీడీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ఈసారి బ్యాక్ డోర్ పాలిటిక్స్ చెయ్యొద్దని హితవు పలికారు.

### సీఎం పదవికి వారే అర్హులు

తెలంగాణ కాంగ్రెస్ లో సమర్థులైన సీఎం అభ్యర్థులు ఎంతో మంది ఉన్నారని షర్మిల్ అన్నారు. ఆ పార్టీ నేత భట్టి విక్రమార్క సీనియర్, పాదయాత్ర కూడా చేశారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సీఎం పదవికి అర్హులని చెప్పారు. సీఎం ఎవరనేది ఆ పార్టీ నేతలే తేల్చుకుంటారని పేర్కొన్నారు. బ్లాక్ మెయిలర్స్ మాత్రం సీఎం కాకూడదని ఆకాంక్షించారు.

# పోస్టల్ బ్యాలెట్ బాక్సులు ఇక్కడెలా? తెరిచారా?

ఆరు బాక్సులు ఆర్డీవో కార్యాలయం ఉండటంపై కాంగ్రెస్ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రిటర్నింగ్ అధికారి తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. కాగా, స్ట్రాంగ్ రూంలకు తరలించడం కొంత ఆలస్యమైందని సంబంధిత అధికారులు చెప్పినట్లు సమాచారం. కాంగ్రెస్ నేతల ఆందోళనతో చివరకు పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూంకు తరలించారు అధికారులు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు విరమించాయి. అయితే, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చేజారకుండా జాగ్రత్తలు

పూర్తి మెజార్టీ రాని పక్షంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయంపై ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికే ప్లాన్లు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థులను ట్రాప్ చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని డీకే శివకుమార్ ఆరోపించారు. కేసీఆరే స్వయంగా తన పార్టీ అభ్యర్థులను సంప్రదించినట్లు ఆయన ఆక్షేపించారు. అయితే క్యాంపు రాజకీయాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించిందన్న ఆరోపణలపై స్పందించిన డీకే శివకుమార్ ఆ అవసరం రాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే మెజార్టీ రాకపోతే మాత్రం తమకు మద్దతిచ్చే నేతలను క్యాంపులకు తరలించే అవకాశం ఉందని శ్రేణులు చెప్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో అన్ని కేంద్రాల వద్ద ప్రత్యేక పరిశీలకులను నియమించింది ఏఐసీసీ. ఏమాత్రం అనుమానం వచ్చినా నాయకత్వం దృష్టికి తీసుకురావాలని సూచించినట్టు సమాచారం. అటూ ఇటూగా ఉన్న అభ్యర్థులపై, బీఆర్ఎస్ పార్టీతో సంబంధాలున్న నేతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించినట్టు తెలుస్తోంది.

# బీఆర్ఎస్‌పై సీఈవోకు కాంగ్రెస్ ఫిర్యాదు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల ఫలితాల వేళ రాష్ట్రంలో అధికారం దుర్వినియోగం కాకుండా చూడాలని కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ను కోరారు. ఈ మేరకు శనివారం ఉదయం ఆయన్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంజన్ కుమార్ యాదవ్, ఇతర సీనియర్ నేతలు సీఈవోను కలిసిన వారిలో ఉన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఈసీ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా 4 అంశాలపై ఫిర్యాదు చేశారు. ఈ నెల 4న జరగబోయే కేబినెట్ భేటీలో కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా నిలువరించాలని ఈసీని కోరినట్లు తెలుస్తోంది. అలాగే, నిధుల విడుదలకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాలపైనా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. సీఈవోను కలిసిన అనంతరం కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

### 4 అంశాలపై ఫిర్యాదు

బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదని, ఆ పార్టీకి సంబంధిచిన కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయిస్తున్నారని కాంగ్రెస్ నేతలు సీఈవోకు ఫిర్యాదు చేశారు. 'రైతు బంధు నిధులను కాంట్రాక్టర్ల బిల్లులకు మళ్లిస్తున్నారు. సుమారు రూ.6 వేల కోట్లను తమకు నచ్చిన వారికి ఇచ్చేందుకు సర్కారు యత్నిస్తోంది. సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని భూముల్ని ధరణి పోర్టల్ లోకి మార్చేస్తున్నారు. అసైన్డ్ భూములు ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయకుండా చూడాలి. ఆ భూముల రికార్డులు మారకుండా చూడాలి.' అని ఈసీని కోరినట్లు చెప్పారు. ప్రభుత్వ లావాదేవీలపై నిఘా పెట్టాలని, 4 అంశాలపై వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

### కేబినెట్ భేటీపై

ఎన్నికల ఫలితాల వేళ సోమవారం కేబినెట్ భేటీలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకుండా నిలువరించాలని ఈసీని కోరినట్లు ఉత్తమ్ తెలిపారు. 'ఎన్నికల ఫలితాల వేళ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఆదివారం గెలుపు ధ్రువపత్రాలను మా చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు తీసుకుంటారు. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని సీఈవోను కోరాం.' అని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదివారం కేబినెట్ భేటీ ఎందుకు ఏర్పాటు చేశారో తెలియదని, రాజీనామాలు సమర్పించేందుకే కేబినెట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉండొచ్చని పేర్కొన్నారు.

# తుఫాను ప్రభావంపై జగన్ సమీక్ష

తరలించడంతోపాటు, పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని, అక్కడ సరైన వసతులు కల్పించాలన్నారు. పునరావాస శిబిరాల్లో బాధితుల కోసం తాగునీరు, ఆహారం, పాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.తుపాను ప్రభావంతో నెల్లూరు జిల్లాలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తుపాను సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు తుపాను ప్రభావం జిల్లాపై ఉంటుందన్నారు కలెక్టర్. 3వ తేదీ మధ్యాహ్నం నుంచి ప్రభావం పెరుగుతుందని, 4వ తేదీ సోమవారం భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, పౌర సరఫరాలు, తదితర విభాగాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1077 కాల్ సెంటర్ 24 గంటలు పనిచేసేలా సిబ్బందిని నియమించామని వివరించారు.

సోమవారం భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ ఆదేశాలు ఇచ్చారు కలెక్టర్ హరి నారాయణన్.నెల్లూరు జిల్లాకు సముద్రతీరంతోపాటు కండలేరు, సోమశిల రెండు ప్రధాన జలాశయాలున్నాయి. ఈనెల 3 నుండి 5వరేదీ వరకు సముద్ర తీరంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు ఆదేశాలిచ్చారు. పెన్నాపరివాహక మత్స్యకారులను కూడా అప్రమత్తం చేశారు. సోమశిల, కండలేరు ప్రధాన జలాశయాల్లోకి ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఇక దక్షిణ మధ్య రైల్వే కూడా తుపాను ప్రభావంతే పలు రైళ్లను రద్దు చేసింది. 140కి పైగా రైళ్లను రద్దు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్టు ప్రకటించారు. రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు అధికారులు. భారీ వర్షాలకు ఇతర ప్రైవేటు వాహనాల సౌకర్యం కూడా తక్కువగా ఉండే అవకాశముంది. తుపాను సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం వాయుగుండం కారణంగా కోస్తాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారానికి ఇది తుపానుగా బలపడుతుందని అంచనా. తుపాను ప్రభావంతో ఆది, సోమవారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి. ఈనెల 4వతేదీ సోమవారం నెల్లూరు, మచిలీపట్నం మధ్యలో తుపాను తీరందాటుతుందని చెబుతున్నారు. తీరం దాటిన తర్వాత కూడా భారీ వర్షాలు కురుస్తాయి. మంగళవారంతో తుపాను ప్రభావం తగ్గిపోయే అవకాశముంది.

# ఆదిత్య ఎల్1 ప్రయాణంలో మరో మైలురాయి

ఈ ఉపగ్రహంలోని ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ (యాస్పెక్స్) తన ఆపరేషన్స్‌ను ప్రారంభించినట్టు ఇస్రో తాజాగా వెల్లడించింది. ఈ పేలోడ్‌లోని రెండు పరికరాల పరిశోధనలు కొనసాగుతున్నాయని, సౌర గాలులను అధ్యయనం చేస్తున్నాయని పేర్కొంది. ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. వీటిలో సూపర్ థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్ (స్టెప్స్) సెప్టెంబరు 10న, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రోమీటర్ (స్విస్)ను నవంబరు 2న యాక్టివేట్ చేశారు.ఈ పరికరాల కార్యకలాపాలు ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతున్నాయని ఇస్రో వెల్లడించిది. స్విస్‌లోని రెండు సెన్సార్లు 360 డిగ్రీల్లో తిరుగుతూ సూర్యుడి గురించి పరిశీలిస్తున్నాయి. ఇవి గత నెలలోని రెండు తేదీల్లో సోలార్ విండ్ అయాన్లు, ప్రైమరీ ప్రోటాన్స్, ఆల్ఫా పార్టికల్స్‌ను విశ్లేషించినట్లు ఇస్రో తెలియజేసింది. ఈ సెన్సార్ సేకరించిన ఎనర్జీ హిస్టోగ్రామ్‌ను పరిశీలించిన తర్వాత.. ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో కొన్ని వైవిధ్యాలు ఉన్నట్లు గుర్తించామని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఈ తాజా విశ్లేషణతో సౌర గాలుల లక్షణాలపై సుదీర్ఘంగా నెలకొన్న ఎన్నో సందేహాలకు సమాధానాలు లభ్యమయ్యే అవకాశముందని ఇస్రో వివరించింది. అంతేగాక, సౌర గాలుల్లో అంతర్లీనంగా ఉండే ప్రక్రియలు, భూమిపై అవి ఎలాంటి ప్రభావం చూపుతాయనే అంశంపై సమగ్ర పరిశోధనలకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపింది. అలాగే, లాగ్రాంజ్ పాయింట్ వద్ద చోటుచేసుకునే కరోనల్ మాస్ ఎజెక్షన్ (సీఎంఈ)పై ఓ అవగాహనకు రావచ్చని వెల్లడించింది.కాగా, సెప్టెంబరు 2న సూర్యుడిపై అధ్యయనం కోసం ఇస్రో ప్రయోగించిన 'ఆదిత్య – ఎల్ 1' నాలుగు నెలల సుదీర్ఘ ప్రయాణం దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ ఉపగ్రహాన్ని ఎల్1 పాయింట్‌లో ప్రవేశపెట్టే ప్రక్రియ వచ్చే జనవరి 7 నాటికి పూర్తవుతుందని ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్-1కి ఆదిత్య- ఎల్1 చేరుకున్న తర్వాత.. దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ నిరంతరం సూర్యుడ్ని అధ్యయనం చేస్తుంది.

అంతర్జాతీయ సైంటిఫిక్ కమ్యూనిటీ సేకరించిన డేటా అన్వేషణపై మరింత ఆసక్తి పెంచుతుండగా క్లిష్టమైన సౌర గాలులు, భూమిపై దాని ప్రభావాల గురించి విస్తృతమైన సమాచారం ఆవిష్కరించడానికి యాస్పెక్స్ సిద్ధంగా ఉంది. ఈ పరిశోధనలు సౌర దృగ్విషయాలపై మన అవగాహనకు గణనీయంగా దోహదపడతాయని, అంతరిక్ష వాతావరణ అంచనా సామర్థ్యాలను మెరుగుపరుస్తాయని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హ్యాట్రిక్ లోడింగ్.. గెట్ రెడీ ఫర్ సెలెబ్రెషన్

కట్ చేస్తే పోలింగ్ తర్వాత వెలువడిన ఎగ్జిట్ పోల్స్ వాళ్ల నమ్మకానికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీకే మొగ్గు చూపాయి. చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ వస్తుందని తెలిపాయి. అవి చూసిన తర్వాత కూడా కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి కచ్చితంగా తమ పార్టీదే అధికారమని చెప్పటం గమనార్హం. గతంలో కూడా ఎగ్జిట్ పోల్స్ తప్పని నిరూపించామని ఈసారి కూడా అదే జరుగుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.

కార్యకర్తలెవ్వరూ ఎగ్జిట్ పోల్స్ చూసి నిరుత్సాహ పడకూడదని వచ్చేది సారు సర్కారేనని ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు.కాగా కొన్ని గంటల్లో కౌంటింగ్ మొదలవుతున్న నేపథ్యంలో హ్యాట్రిక్ లోడింగ్ అంటూ తుపాకీతో గురిపెట్టిన ఫొటోను షేర్ చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. లోకమంతా కాంగ్రెస్ పార్టీదే అధికారం అంటుంటే కేసీఆర్, కేటీఆర్ మాత్రం మనదే సర్కార్ అని ఏ ధీమాతో చెప్తున్నారన్నది శ్రేణులు చర్చించుకుంటున్నారు. మరి వీళ్ల గురి నిజమవుతుందా లేక తప్పుతుందా అన్నది మరి కొద్ది గంటల్లో తేలిపోనుంది.

# వారంతా దర్జాగా వైసీపీలోకి వెళ్లిపోవచ్చు

ఏ ప్రజల కోసం నిలబడాలనుకుంటున్నామో దానికి తూట్లు పొడుస్తున్నట్లన్నారు. అందుకే అలాంటి చర్యలను సహించేది లేదన్నారు. ఆషామాషీగా ఈ పొత్తు నిర్ణయం తీసుకోలేదన్నారు.తాను ఆలోచించి అన్ని నిర్ణయాలు తీసుకుంటానని.. ఏ నిర్ణయం తీసుకున్నా అందరికీ మంచి జరిగేలా, రాష్ట్రానికి మేలు చేసేలా, తెలుగు ప్రజలకు అండగా ఉండేలా నిర్ణయం తీసుకుంటాడని సంపూర్ణంగా నమ్మితే సందేహించరన్నారు. తన నిర్ణయాలను సందేహించేవారు వైఎస్సార్‌సీపీ వెళ్లిపోవచ్చన్నారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా సీరియస్‌గా తీసుకుంటానన్నారు. తాను మొండి వ్యక్తిని, భావజాలాన్ని నమ్మినవాడిని అన్నారు. రాజకీయాల్లో ఎవరూ ఎవరినీ బతిమాలరన్నారు. బీజేపీ నేతలు వచ్చి తెలంగాణలో జనసేనతో పొత్తు పెట్టుకున్నారంటే వాళ్లు తగ్గారని కాదన్నారు. పార్టీ అవసరాన్ని గుర్తించారని తెలుసుకోవాలన్నారు. రాజకీయ ప్రక్రియలో ఎవరినైనా గౌరవించాలని టీడీపీతో పొత్తులోనూ అదే సూత్రం వర్తిస్తుందన్నారు. టీడీపీని తగ్గించేలా జనసేన నేతలు ఎవరూ మాట్లాడినా సహించేది లేదన్నారు.జగన్ లక్ష కోట్లు దోచేసిన దోపీడీదారుడు.. ఆయన దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధం అన్నారు.పదేళ్ల పాటు జగన్ రాజకీయాల వైపు చూడకుండా జనసేన ప్రయత్నిస్తుందన్నారు. ఆ తర్వాత ఆయన మారి ఆయనలోని విషం తగ్గితే అప్పుడు వేరే విషయమన్నారు. ఎందుకు ఒంటరిగా పోటీ చేయరని తనను జగన్ పదే పదే ప్రశ్నిస్తుంటారని ఆయన ఒక మహానుభావుడై ఉంటే అలా ఒంటరిగా పోటీ చేసేవాళ్లమని, ఆయనొక ప్రజాకంటకుడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కులాన్ని మోసం చేస్తున్నానంటూ వైఎస్సార్‌సీపీ వాళ్లు ప్రచారం చేస్తున్నారని ఒకే ఒక కులాభిమానంతో రాజకీయ ప్రస్థానం సాధ్యం కాదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రయోగించే కులం ట్రాప్‌లో నాయకులు ఎవరూ పడొద్దన్నారు. డిసెంబరు 9, 10 తేదీల నుంచి మంగళగిరి కార్యాలయం.. లేని పక్షంలో రాజమహేంద్రవరంలో నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్‌లు, కీలక నాయకులతో సమావేశమై అభిప్రాయాలు తెలుసుకుంటానన్నారు. తన వద్ద కూడా రిపోర్టులు, డేటా ఉన్నాయని, అక్కడి నాయకుల పనితీరు తెలుసున్నారు. లోకేశ్ యువగళం కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. టీడీపీ చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ జనసేన శ్రేణులు కలిసి వెళ్లాలన్నారు.

# స్వచ్ఛ నిజాంపేట్‌లో పడకేసిన పారిశుధ్యం

**- డంపింగ్ యార్డులను తలపిస్తున్న రాజీవ్ గృహకల్ప కాలనీలు**

**- గుట్టలుగా పేరుకుపోయిన చెత్తచెదారంతో తీవ్ర దుర్గంధం**

**- దోమలు ప్రబలి వ్యాధుల బారిన పడుతున్న కాలనీవాసులు**

**- పరిశుభ్రతపై చిత్తశుద్ధి లేని నిజాంపేట్ మున్సిపల్ అధికారులు**





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని గల్లీల్లో పెద్ద ఎత్తున పేరుకు పోయిన చెత్త చెదారం డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. రాజీవ్ గృహకల్ప కాలనీలో ఎన్.ఎం.సీ శానిటేషన్ విభాగం, మున్సిపల్ సిబ్బంది సరిగా విధులు నిర్వహించకపోవడం, చెత్త సేకరణ వాహనాలు రాకపోవడంతో రోజురోజుకు పేరుకుపోతున్న చెత్త చెదారంతో చిన్నపాటి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్‌లు ఇక్కడి సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, చెత్త చెదారంతో దోమలు విపరీతంగా ప్రబలుతూ తీవ్ర దుర్గందం, దుర్వాసనలు వెలువడుతూ పలువురు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్‌కు స్వచ్ఛ నిజాంపేట్ అవార్డు రావడం చూస్తే కేవలం నిజాంపేట్ పేరు గొప్ప... ఊరు దిబ్బ అన్న సామెత చందంగానే మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనితీరు ఉందని వాపోతున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రాంచంద్రనాయక్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాజకీయ నాయకులు కేవలం ఓట్ల కోసమే ఇక్కడ తిరుగుతారని, కనీసం ప్రజల బాగోగులు, సమస్యలపై ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడవద్దని, ఇప్పటికైనా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మొద్దు నిద్ర వీడి పారిశుధ్యంపై దృష్టి సారించి నిత్యం సిబ్బందిచే పారిశుధ్యం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాంచంద్రనాయక్ నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌ను కోరుతున్నారు.

# బడి ఈడు పిల్లల నమోదుపై జిల్లా అధికారులు ముందస్తు సర్వే

**నంద్యాల :** గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో 100 శాతం పూర్తయి విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థులు గైరు హాజరు కాకుండా ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బడి ఈడు పిల్లలు పాఠశాలల్లో నమోదుపై జిల్లా అధికారులు, సంబంధిత విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే 100 శాతం పూర్తయిన సందర్భంగా బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 5-18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడి బయట ఉండకుండా పాఠశాలల్లో లేదా ఓపెన్ స్కూల్లో లేదా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏదో ఒక విద్యాసంస్థలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిఈఆర్ సర్వేపై త్వరలో కేంద్ర బృందం వెరిఫికేషన్ వున్న నేపథ్యంలో ముందస్తు సర్వేపై (ఖఖీఇ ాజఖీఎజ) జిల్లా అధికారులను మండల స్పెషల్ అధికారులుగా నియమించామన్నారు.ప్రతి మండల స్పెషల్ అధికారి తమ పరిధిలోని బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు 30 గృహాలను ర్యాండమ్ తనిఖీ చేసి సూచించిన ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. అలాగే గుర్తించిన పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు తదితర వలరనబుల్ ప్రాంతాల్లో అధిక మంది విద్యార్థులు డ్రాపవుట్స్ ఉన్నట్టు తెలుస్తోందని... ఈ మేరకు సంబంధిత మండల స్పెషల్ అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలను భాగస్వామ్యం చేసి బడి మానేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంఈఓలు, పాఠశాల హెడ్మాస్టర్లతో ఏర్పాటైన మండల బృందాలు వాలంటీర్లను అనుసంధానం చేసుకొని బడిఈడు పిల్లలపై జల్లెడ పట్టి తిరిగి పాఠశాలల్లో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అన్ని గ్రామాల్లో పిల్లలను బడులకు పంపించే విషయంపై దండోరా, టామ్ టామ్ వేయించాలని కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ సుధాకర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, భూగర్భజల శాఖ డిడి రఘురాం, డ్వామా పిడి రామచంద్రారెడ్డి తదితర జిల్లా అధికారులు మండలాల నుండి సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో పాల్గొన్నారు.



# సిల్క్ స్మిత జీవితంపై మరో సినిమా

## - ది అన్‌టోల్డ్ స్టోరీ పేరుతో తాజాగా చిత్రనిర్మాణం

గ్లామర్ డాల్‌గా వెండితెరపై ఓ వెలుగు వెలిగారు సిల్క్‌స్మిత అలనాటి స్టార్ హీరోలతో ఎన్నో ఐటెమ్ సాంగ్స్‌లో నటించారు. పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. వృత్తిపరంగానూ, వైవాహిక జీవితంలోనూ చేదు సంఘటనలు ఎదుర్కొన్న ఆమె 1996 సెప్టెంబర్ 23న ఆత్మహత్య చేసుకున్నారు. జీవితంలో ఎన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. చివరకు వాటిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా బాలీవుడ్‌లో 'డర్టీ పిక్చర్' తెరకెక్కింది. సిల్క్‌స్మితగా విద్యాబాలన్ నటించారు. ఇప్పుడు మరోసారి సిల్క్ జీవిత కథ తెరపై కనిపించనుంది. చంద్రికా రవి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. జయరామ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. 'సిల్క్ స్మిత.. ది అన్‌టోల్డ్ స్టోరీ' పేరుతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం సిల్క్ స్మిత జయంతిని పురస్కరించుకుని చిత్రబృందం తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో చంద్రిక.. సేమ్ స్మితలాగే కనిపించారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కు తోన్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. చంద్రికా రవి 'వీర సింహారెడ్డి' చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్‌లో కనిపించి మెప్పించారు.



# శ్రీలీల ఇప్పుడు ఓ బిజీ స్టార్

## - ఆమె టైమ్ ఇస్తే చాలనకుంటున్నాం
## - నటుడు నితిన్ సంచలన వ్యాఖ్యలు

శ్రీలీల ఇప్పుడు టాలీవుడ్ లో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది, దానికితోడు ఆమె వరస సినిమాలు ఒప్పుకుంటోంది. అందువలన ఆమె చాలా బిజీ అయిపోవటమే కాకుండా, ఒక సినిమాకి ఒకరోజు కాదు, కొన్ని గంటలు కేటాయిస్తే అదే పెద్ద విషయం అన్నట్టుగా అయిపోయింది. ఇదే విషయాన్నీ నటుడు నితిన్ కూడా చెపుతున్నాడు.

నితిన్, శ్రీలీల జంటగా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' సినిమా డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. వక్కంతం వంశిదీనికి దర్శకుడు, నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి నిర్మాత. శ్రీలీలతో చేస్తున్నప్పుడు మీకు ఎంటువంటి ఛాలెంజ్ ఎదురైంది అని నితిన్ ని అడిగితే, అతని సమాధానం అందరికీ నవ్వు తెప్పించింది. ఆమె మా సినిమాకి ఎన్ని గంటలు కేటాయిస్తుంది, షూటింగ్ కి ఎప్పుడు వస్తుంది అనేదే పెద్ద ఛాలెంజ్ అని సమాధానం చెప్పాడు నితిన్. 'ఆమె డేట్స్ ఇస్తే చాలు అదే మాకు ఛాలెంజ్. ఒకవేళ డేట్స్ ఇచ్చినా ఎన్నిగంటలు ఇస్తుంది రెండు గంటలా, మూడు గంటలా, ఒకవేళ రెండు గంటలు మాత్రమే మా షూటింగ్ కి కేటాయిస్తుంది అని తెలిస్తే, ఆ రెండు గంటలకి సరిపడా ఎటువంటి సన్నివేశాలు రాసుకోవాలి, దానికి ఎలా ప్రిపేర్ అవ్వాలి అన్నదే మా ఛాలెంజ్,' అని నితిన్ సెటైరికల్ గా చెప్పాడు. ఆమె డాన్సులు చాలా బాగా చేసిందని, అందుకోసం తాను కూడా బాగా డాన్సులు చెయ్యాల్సి వచ్చిందని చెప్పాడు నితిన్. 'ఆమె డాన్సులకి నేను మ్యాచ్ అయ్యేట్టు చెయ్యాలి అంటే నేను కూడా కొంచెం ప్రిపేర్ అవ్వాలి కదా, లేదంటే ఏంటి నితిన్ డాన్సుల్లో వెనక పడ్డాడు అని మీరే అంటారు, అందుకని ఆమె డాన్సులకి మ్యాచ్ అయ్యేట్టు నేను కూడా డాన్సులు చేసాను,' అని చెప్పారు నితిన్.

మరి శ్రీలీల డేట్స్ అంత ఇబ్బందిగా వుండి, ఆమె దొరకడమే కష్టం అనుకున్నప్పుడు ఆమెనే మళ్ళీ నితిన్ తదుపరి సినిమాలో కూడా పెట్టుకున్నారు ఎందుకు? ఆ సినిమాలో ముందు రష్మిక అనుకున్నారు, కానీ ఆమె తేదీలు ఇవ్వడం కష్టం అయిందని, శ్రీలీలని పెట్టుకున్నారు, ఈమె కూడా చాలా బిజీ అయిపొయింది అంటున్నారు కదా, అన్నదానికి నితిన్ సమాధానం వింటే షాక్ అవుతారు. 'అప్పుడు మా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' దర్శకుడుకి కూడా చెప్పాము, వినలేదు, అనుభవించాం, అలాగే నా రాబోయే సినిమా దర్శకుడు వెంకీ కి కూడా చెప్పాము, అతను కూడా వినిపించుకోలేదు, మేము అనుభవించిన బాధ అతను కూడా అనుభవిస్తే అప్పుడు తెలుస్తుంది,' అని నితిన్ సమాధాం ఇచ్చి, అందరినీ నవ్వించాడు.

# ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ నుంచి

## - ఒలే ఒలే పాపాయి'సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్ ట్రైలర్‌లు అభిమానులను ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ మాస్ సాంగ్ వదిలారు.ఈ మూవీ నుంచి 'ఒలే ఒలే పాపాయి' అంటూ సాగే మాస్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియ ఆలపించగా.. హ్యారిస్ జయరాజ్ సంగీతం అందించాడు. జానీ మాస్టర్ డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇక ఈ పాటకు సంబంధించి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 4న విడుదల చేయనున్నారు.కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీలో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం.




# కలెక్షన్లలో దూసుకుపోతున్న యానిమల్




రణ్‌బీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలైంది. సినిమా నిడివి, వయొలెన్స్ ఎక్కువ ఉండడంతో ఓ వర్గం ప్రేక్షకుల నుంచి కాస్త మిశ్రమ స్పందన వచ్చినా కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్ దగ్గర దుమ్ముదులిపేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే సత్తా చూపిన ఈ చిత్రం ఫస్ట్ డే కలెక్షన్లలోనూ సత్తా చాటింది. ఢిల్లీలో 1318 షోలు పడగా 79 శాతం ఆక్యుపెన్సీతో నడిచింది. ఢిల్లీలో 1040 షోలు, హైదరాబాద్‌లో 316 షోలు 82 శాతం ఆక్యుపెన్సీ, తమిళంలో 88 షోలు 30 శాతం ఆక్యుపెన్సీతో తొలిరోజు ముగిసింది. దేశవ్యాప్తంగా హిందీలో 54.78 కోట్లు, దక్షిణాదిలో రూ.9.05 కోట్లు వసూళ్లు రాబట్టగా మొత్తంగా చూస్తే తొలి రోజు ఈ చిత్రం 63.80 కోట్లు వసూళ్లు రాబట్టినట్లు బాలీవుడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. 'సెలవు రోజులు కాదు, ఫ్రాంఛైజ్ సినిమా కాదు, భారీ కామియో ఆర్టిస్ట్‌లు లేరు, అడల్ట్ సర్టిఫికెట్ చిత్రం, మూడు గంటలకుపైగా నిడివి, మరో సినిమాతో పోటీ అయినా మొదట రోజు కలెక్షన్లు అదరగొట్టింది. రణ్‌బీర్‌కి భారీ ఓపెనింగ్స్ చిత్రమిది' అని తరణ్ ఆదర్శ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.ఈ ఏడాది విడుదలైన భారీ చిత్రాల్లో ఫస్ట్ డే కలెక్షన్ల పరంగా టాప్ 5 చిత్రాలు తీసుకుంటే షారుక్‌ఖాన్ జవాన్ 65.50 కోట్లు, పఠాన్ రూ.57 కోట్లు, యానిమల్ 54.75 కోట్లు, కేజీఎఫ్ 53.95 కోట్లు, వార్ 51.30 కోట్లు వసూళ్లు రాబట్టాయి. తాజాగా విడుదల యానిమల్ చిత్రం మూడో స్థానంలో ఉంది.




# కనగరాజ్ నిర్మాణంలో ఫైట్ క్లబ్




కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ఐ 'జి స్క్వాడ్' అనే పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చే మొదటి సినిమాను కూడా లోకేష్ రీసెంట్‌గా ప్రకటించేశాడు. ఫైట్ క్లబ్ అంటూ ఈ సినిమా రానుండగా.. ఉరియాడి ఫేం విజయ్ కుమార్ హీరోగా నటిస్తున్నాడు. ఇక ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.. తాజాగా ఈ మూవీ నుంచి చిత్రబృందం మరో సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీకి సంబంధించి టీజర్‌ను నేడు సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటించారు. అబ్బాస్ ఏ రహ్మత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి గోవింద్ వసంత సంగీతం అందిస్తున్నారు. 2023 డిసెంబర్‌లో థియేటర్లలో సందడి చేయనుందని మేకర్స్ ప్రకటించారు. అయితే ప్రస్తుతం లోకేశ్ బ్యానర్‌లో వస్తున్న ఈ మూవీ ఈ కథతోనే వస్తుందా లేదా వేరే స్టోరీనా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# అపుడు వైఎస్, ఇప్పుడు రేవంత్



## తెలంగాణలో కాంగ్రెస్‌కు భారీ జన ప్రభంజనం

- 2023లో ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రతిష్ఠిస్తున్న రేవంత్
- పీకల్లోతు కష్టాల్లో ఉన్న పార్టీని గట్టెక్కించే ధీటైన నాయకత్వం
- కాంగ్రెస్ పార్టీకి సంజీవని అందించిన టీపీసీసీ చీఫ్ రేవంత్



(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)

తెలంగాణలో కాంగ్రెస్ జన ప్రభంజనం సృష్టించనుంది. ఈ విషయాన్ని అన్నీ సర్వే సంస్థలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేస్తూ ప్రకటించాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా హస్తం శ్రేణులు, క్యాడర్'లో జోష్ సంతరించుకుంది. దాదాపుగా 70కిపైగా సీట్లు గెలవనుందని స్పష్టం చేశాయి.

### రేవంత్ ధీటైన నాయకత్వం..

ఓ వైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఇప్పటికే దాదాపుగా ఖరారు కాగా మరోవైపు రేవంత్ ధీటైన నాయకత్వంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. 2004లో కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారం వైపు నడిపించిన ఘనత ఆనాటి మహానేత వైఎస్సాఆర్'ది కాగా, ఈనాడు 2023లో అదే బలమైన నాయకత్వం మళ్లీ రేవంత్ రెడ్డి రూపంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి అందింది.

### 10 ఏళ్ల పాటు కేసీఆర్ అధికారం..

2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుంచి అప్పటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ పార్టీ అధికారం చెలాయించింది. కేసీఆర్ సీఎంగా దాదాపు 10 ఏళ్ల పాటు కొనసాగారు.

ఈ క్రమంలోనే ఉద్యమ పార్టీగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర సమితి, ఆ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ తొలి ప్రభుత్వాధినేతగా సీఎం కేసీఆర్, ఉద్యమ ఆకాంక్షలు నీళ్లు, నిధులు, నియామకాలు నేరవేర్చలేదని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు భగ్గుమన్నారు.

### సీఎం పీఠం దిగిపోయే సమయం వచ్చింది..

రాజకీయ అవినీతి హెచ్చుమీరిందని, కుటుంబ పాలన, ప్రజా వ్యతిరేకంగా పాలనాపరమైన విధానాలు, ప్రజలకు జనరంజక, ప్రజారంజక పాలన అందించలేకపోయారని కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెల్లుబీకింది. ఈ నేపథ్యంలోనే 2014, 2018లో రెండు సార్లు అధికారం దక్కించుకున్న కేసీఆర్, ఈసారి మాత్రం తెలంగాణలోని కొన్ని వర్గాల ఆగ్రహానికి గురయ్యారు. దీంతో సీఎం పీఠం దిగిపోయే సమయం వచ్చిందని అంతా భావిస్తున్నారు.

### కేసీఆర్ నియంతృత్వానికి ఎదురొడ్డిన రేవంత్..

మరోవైపు కేసీఆర్'కు ప్రత్యామ్నాయంగా తొలి రెండు దఫాల ఎన్నికల సందర్భంగా ఏ రాజకీయ నేత కూడా నిలదొక్కుకోలేకపోయారు. గులాబీ పార్టీ ఎత్తులకు ప్రతీసారి కాంగ్రెస్ ఇబ్బందులు పడింది. ఓ వైపు నాయకత్వం లోపం, మరోవైపు ఇంటిదొంగలతో ప్రజల్లో పలచపడినట్లైంది. దీంతో దిల్లీ కాంగ్రెస్ అధిష్ఠానం బలమైన నాయకుడి కోసం ఎదురుచూసింది. రేవంత్ రెడ్డి రూపంలో కాంగ్రెస్ పార్టీకి మరో వైఎస్ఆర్ దొరికినట్లైంది.

### మరో వైఎస్సాఆర్'గా మారుతున్న రేవంత్..

1. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటం
2. మాట తప్పని మడమ తిప్పని నేత
3. దూకుడు స్వభావం
4. ధీటైన నాయకత్వం
5. నమ్ముకున్న క్యాడర్'కు రక్షణ
6. ప్రజల్లో విశేష ఆదరణ
7. ఏ పరిస్థితుల్లోనైనా ధైర్యంగా నిలబడటం
8. చెదరని ఆత్మవిశ్వాసం
9. ప్రజా పరిపాలనా
10. ప్రతిపక్ష నేతలుగా ప్రభుత్వాలను నిలదీసే తనం

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సారథులు వీరే..

పొన్నాల లక్ష్మయ్య – 2014 మార్చి 11 నుంచి 2015 మార్చి 2
ఉత్తమ్ కుమార్ రెడ్డి – 2015 మార్చి 2 నుంచి 2021 జూలై 7
రేవంత్ రెడ్డి – 2021 జూలై 7 నుంచి నేటి వరకు (అధికారం వరకు)

### కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోసిన రేవంత్..

కేవలం రెండున్నర ఏళ్లలోనే, లేవలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలు ఊదారు. ఇక కాంగ్రెస్ పని అయిపోయింది, ఇక జనానికి దిక్కెవరూ అని భావించిన పరిస్థితులో రేవంత్ రెడ్డి ఒక ఆశకిరణంలా వచ్చేశాడు. 2021లో టీపీసీసీ చీఫ్ బాధ్యతలు స్వీకరించిన రేవంత్, ఇక వెనుదిరిగి చూడలేదు.

### వాక్చాతుర్యంమే ఆయుధంగా వాడిన రేవంత్..

అధికార పార్టీపై, ప్రభుత్వంపై , కేసీఆర్ విధానాలపై నిప్పులు చెరిగారు. 8 ఏళ్ల కేసీఆర్ నిరంకుశ పాలన, పెత్తనం పాలనపై విసుగు చెందిన తెలంగాణ సమాజం, ఇక రేవంత్'ను ఆరాధించడం మొదలెట్టారు. కేసీఆర్'కు ప్రత్యాప్నాయంగా రేవంత్ నిలిచాడు. ధీటైన నాయకత్వం పటిమతో, కేసీఆర్ ఎత్తులకు పై ఎత్తులు వేశారు. ఏ మాటల గారడీతో కేసీఆరక్ ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం పొందాడు, ఇప్పుడు అదే వాక్చాతుర్యంతో అదే ప్రజలను ప్రజల తెలంగాణ పక్షాన రేవంత్ నిలబెట్టారు. దీంతో రేవంత్ రెడ్డికి తెలంగాణలో తిరుగులేని నాయకుడిగా అవతరించనున్నారు.

# బావర్చి హోటల్ బిర్యానీలో బల్లి

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు
- కాసులకు కక్కుర్తి పడి ఫుడ్ ఇన్స్పెక్టర్లు ప్రజలను పట్టించుకోవడం లేదా
- హోటల్ పై ఫిర్యాదు చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోరు ఎందుకు
- అధికారులు ఉన్నది ప్రజా సమస్యలను తీర్చితందుకా లేక కాసులు కనబడితే సమస్యలు కనపడవా.?
- ప్రజల ప్రాణాలు అంటే జిహెచ్ఎంసి ఫుడ్ ఇన్స్పెక్టర్ లకు లెక్క లేదా.?






**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ జంట నగరాల్లో ఆర్టీసీ చౌరస్తా లో ఉన్న బాపర్చి హోటల్ బిర్యాని కి ఉన్న ప్రత్యేకత చెప్పుకోనవసరం లేదు, సెలబ్రిటీలు, సినీ హీరోలు, రాజకీయ నాయకులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎంతో ఇష్టపడి తినే బిర్యాని బావర్చి బిరియాని, ఆర్టీసీ క్రాస్ రోడ్ లో బావర్చి బిర్యాని తినాలంటే దాదాపు ఒక గంట వరకు వేచి ఉండక తప్పదు, బిర్యానీలు ఏం మాయ ఉందో కానీ బావార్చి బిరియాని అంటే ఇష్టపడని వారు ఉండరు, బావార్చి బిరియాని తిందామని ఆన్లైన్లో భోజనాన్ని తెప్పించుకున్నారు. తీరా భోజనం తిందామని బిర్యానీని ఇప్పి చూస్తే అందులో చనిపోయి ఉన్న బల్లి ప్రత్యక్షమవడంతో ఆశ్చర్యాన్ని గురయ్యారు. బావార్చి బిర్యానీలో బ ల్లి రావడం బావార్చి బిరియాని పై ఎన్నోసార్లు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఫుడ్ ఇన్స్పెక్టర్లకు ఫిర్యాదు చేసిన నామమాత్రంగా ఎంక్వయిరీ పేరుతో వచ్చి వెళ్తున్నారు తప్ప కఠిన చర్యలు తీసుకొని సీజ్ చేయడం లేదని హోటల్ లో కిచెన్ రూమ్ లో ఎలాంటి పరిస్థితి ఉంటుందో గమనించారని ఫుడ్ ఇన్స్పెక్టర్లు కాసుల కక్కుర్తి పడి చూసి చూడనట్లుగా బావార్చి హోటల్ పై చర్యలు తీసుకుంటూ లేరని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో చర్యలు తీసుకుంటే లేరని, ఇష్టపడి బిర్యానీ తిందామంటే బల్లులు, జిల్లా పురుగులు, బిర్యానీలో ప్రత్యక్షమవుతుంటే ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు ప్రతినెల జీతాలతో పాటు హోటల్ యజమానులు వీళ్లకు మామూళ్లు ఇవ్వడంతో హోటల్ పై ఫుడ్ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకుంట లేరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్లు హోటళ్లను తనిఖీ చేసిన దాఖలాలు ఎక్కడా లేవని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా తనిఖీలు చేసి కాసుల కక్కుర్తి పడి చర్యలు తీసుకుంటే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు సేకరించిన శాంపిల్స్ రిపోర్టులను కూడా బయటికి చెప్పడం లేదని రిపోర్టులు వచ్చిన తర్వాత హోటల్ యజమానులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని కావలసింది దండుకుంటున్నారని నగరవాసులు మండిపడుతున్నారు.

ఈ రిపోర్టులను మీడియాకు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పేరుకు మాత్రం పెద్దపెద్ద హోటల్లు ఉన్నాయని కిచెన్ రూమ్ లో మాత్రం అశుభ్ర వాతావరణంలో కంపు కొడతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే హోటళ్ల పై ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాసుల కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలను గాలిలో దీపంలా చూస్తున్న ఫుడ్ ఇన్స్పెక్టర్లపై, అధికారులపై ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు ఎక్కడ జరగకుండా హోటల్ యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారులు హోటల్ యజమానులకు వత్తాసు పలుకుతే వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు ఇలాంటి హోటల్ పై చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి మరి.




# ఈ అభాగ్యులకు చేయూతనివ్వండి



**బోధన్ (ప్రశ్న న్యూస్ )** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలోని పండరి పూరి చాయ్ సెంటర్ వద్ద ఓ తల్లి రెండు నెలల పాపమూడు సంవత్సరాల ఇద్దరు బాబులతో యాచకురాలిగా మారిబిచ్చం ఎత్తుకుంటున్న దృశ్యం పలువురిని నీవేర పరుస్తుంది.ప్రజలారా ముందుకు రండిచిన్నారులతో కూర్చున్న దృశ్యంబోధన్ పట్టణంలో ఉండడం విధారకరంఆ తల్లిని అడగగా బోధన్ పట్టణ వాసిని ఇంటి నుంచి గెంటి వేశారని సమాధానం ఇచ్చింది. బోధన్ పట్టణ ప్రజలారా ముందుకు రండి ఆ చిన్నారులను చూసి వారిని ఆదుకోవడంలో ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# కుట్రలతో నన్ను చాలా ఇబ్బంది పెట్టారు: సీతక్క ఆవేదన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ ):** బీఆర్ఎస్ నేతలు తనను వ్యక్తిగతంగా విమర్శిస్తూ, కుట్ర రాజకీయాలతో ఇబ్బంది పెట్టారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. తన కార్యకర్తలను డబ్బులతో కొని, తనపై తప్పుడు ప్రచారం చేయించారని విమర్శించారు. ఎన్ని కష్టాలు వచ్చినా తాను ములుగు ప్రజల వెంటే ఉంటానని చెప్పారు. కష్టకాలంలో కూడా తాను ప్రజల వెంటే ఉన్నానని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పారని... ఆడబిడ్డ ఉసురు వారికి కచ్చితంగా తగులుతుందని చెప్పారు. ఆడబిడ్డగా తనను ములుగు ప్రజలు ఆదరించారని... చిన్న పిల్లలు కూడా తనను అక్కున చేర్చుకున్నారని తెలిపారు. ఇంతకన్నా తన జీవితానికి ఏం కావాలని అన్నారు. తన గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ ప్రధాని అయ్యేలా కృషి చేస్తానని అన్నారు.

# మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లిపై అట్రాసిటీ కేసు నమోదు



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** సిట్టింగ్ ఎమ్మెల్యే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుపై అట్రాసిటీ కేసు నమోదైంది. పోలింగ్ ముగిసిన అనంతరం మేడ్చల్ జిల్లా అల్వాల్ మండలంలోని యాప్రాల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కౌన్సెలర్ కరంచందర్‌ను ఎమ్మెల్యే కులం పేరుతో దూషించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. బాధిత కౌన్సెలర్ కరంచందర్ ఫిర్యాదుతో జవహర్‌నగర్ పోలీసులు ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. మరో వర్గానికి చెందిన వారు కూడా ఫిర్యాదు చేయడంతో ఇంకో ఇద్దరిపైనా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాలు దాటి బయటికి రావొద్దు: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ ( ప్రశ్న న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రేపు జరగనున్న నేపథ్యంలో సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ దే విజయం అంటుండగా, గతంలోనూ ఎగ్జిట్ పోల్స్ ఇలాగే చెప్పాయని బీఆర్ఎస్ అంటోంది. ఈ నేపథ్యంలో, ఫలితాల సరళిపై ఆసక్తి పెరిగింది. రేపు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నేతలతో వర్చువల్ గా భేటీ అయ్యారు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాలు దాటి బయటికి రావొద్దని స్పష్టం చేశారు. ఏఐసీసీ పరిశీలకులు కూడా కౌంటింగ్ కేంద్రాల వద్దే ఉండాలని సూచించారు. ఏదైనా ఇబ్బంది వస్తే వెంటనే పార్టీ రాష్ట్ర నాయకత్వానికి సమాచారం అందించాలని నిర్దేశించారు. కౌంటింగ్ నేపథ్యంలో, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఈ రాత్రికి హైదరాబాద్ చేరుకోనున్నారు. హోటల్ తాజ్ కృష్ణ నుంచి ఆయన కౌంటింగ్ సరళిని పర్యవేక్షించనున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588